ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి
vaarthasandhya@gmail.com

RNI TGTEL/25/A5065

vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు




SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV

Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.com సంపుటి : 01 సంచిక : 100 శుక్రవారం 27 - 03 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజీలు : 08 వెల : 6/-
Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.com VOLUME : 01 Issue : 100 Friday 27 - 03 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

# రాజీవ్ ఆరోగ్యశ్రీని రూ.10 లక్షలకు పెంచాం

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో ఆరోగ్య శ్రీ బకాయిలపై స్పందించిన సీఎం
- ఇప్పటి వరకు రూ.2408 కోట్లు చెల్లించాలని ప్రకటన
- గత ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల విషయంలో అవినీతి జరిగిందని ఆరోపణ
- గత ప్రభుత్వ హయాంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద నెలకు రూ.52 కోట్ల ఖర్చు చేస్తే తమ ప్రభుత్వం ప్రతీనెలా రూ.89 కోట్లు వెచ్చిస్తోందని తెలిపారు
- రూ.2046 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**వార్త సంధ్య, హైదరాబాద్, మార్చి 26 :**
రాజీవ్ ఆరోగ్యశ్రీ బకాయిలు గత ప్రభుత్వం నుంచి వచ్చాయన్న సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ హయాంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద నెలకు రూ.52 కోట్ల ఖర్చు చేస్తే తమ ప్రభుత్వం ప్రతీనెలా రూ.89 కోట్లు వెచ్చిస్తోందని తెలిపారు. ఇప్పటివరకు రూ.2408.51 కోట్లు తమ ప్రభుత్వం చెల్లించిందని స్పష్టం చేశారు. ఇందులో ప్రభుత్వ ఆస్పత్రులకు రూ.927 కోట్లు, ప్రైవేటు ఆస్పత్రులకు రూ.1,480 కోట్లు బకాయిలు చెల్లించామని రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. గత ప్రభుత్వం రూ.600.27 కోట్లు బకాయిలు పెట్టిందని, అందులో ప్రభుత్వం ఆస్పత్రులకు రూ.240.11 కోట్లు, ప్రైవేటు ఆస్పత్రులకు రూ.360.16 కోట్ల బకాయిలు ఉన్నాయని తెలిపారు. పేదల వైద్యానికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని స్పష్టం చేశారు. ప్రైవేట్ ఆస్పత్రులకు ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించక పోవడంతో పేదల వైద్యంపై ప్రభావం పడుతోందన్న ప్రచారంలో నిజం లేదని - మిగతా 2 లో




## సర్కారీ బడుల్లో ఇక చేపల కూర

- రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం
- ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్న భోజనంలో చేపల కూర
- విద్యార్థుల కోసం ప్రత్యేకంగా తెలపియా చేపల పెంపకం
- ఈ చేపలో ఒకే ముల్లు ఉండటంతో పిల్లలకు సురక్షితం
- అసెంబ్లీలో మంత్రి వాకిటి శ్రీహరి కీలక ప్రకటన
- గ్రామస్థాయిలో క్రీడలను బలోపేతం చేస్తామని వెల్లడి

## విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం




- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- విద్య, వైద్య రంగాలకే తమ ప్రభుత్వంలో పెద్దపీట అని సీఎం రేవంత్ స్పష్టీకరణ
- రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు ఇందిరమ్మ జీవిత బీమా పథకం అమలు
- బోధనాసుపత్రులకు ఆరోగ్యశ్రీ రోగులను రిఫర్ చేసే ఆలోచనలో ప్రభుత్వం
- సీఎం సహాయనిధికి ఆన్‌లైన్ దరఖాస్తులతో అక్రమాలకు అడ్డుకట్ట వేశామన్న సీఎం

# నేడు ముఖ్యమంత్రులతో ప్రధాని మోదీ కీలక సమావేశం

- పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో సమావేశం
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడనున్న ప్రధానమంత్రి
- అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మాట్లాడనున్న మోదీ
- సంక్లిష్ట పరిస్థితులు సుదీర్ఘంగా కొనసాగే అవకాశముందన్న ప్రధాని



**వార్త సంధ్య, ఢిల్లీ, మార్చి 26 :**
పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో, ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేడు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులతో సమావేశం కానున్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎంలతో మాట్లాడనున్నారు. పశ్చిమాసియాలో 27 రోజులుగా యుద్ధ వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. యుద్ధానికి అమెరికా తాత్కాలిక విరామం ప్రకటించినప్పటికీ, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య సంఘర్షణ కొనసాగుతోంది.పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సంక్లిష్ట పరిస్థితులు దీర్ఘకాలం కొనసాగే అవకాశం ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ఇది అందరికీ పరీక్షా సమయమని అన్నారు. సంక్షోభం నుంచి బయటపడటంలో రాష్ట్రాలన్నీ కేంద్రంతో కలిసి టీమిండియాలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని సూచించారు.కాగా, అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ సమావేశానికి దూరంగా ఉండనున్నట్టు తెలుస్తోంది.

## అబుదాబిపై ఇరాన్ క్షిపణి దాడి శకలాలు మీద పడి భారతీయుడి మృతి

- అబుదాబిలో కూల్చివేసిన క్షిపణి శకలాలు పడి ప్రమాదం
- ఈ ఘటనలో ఒక భారతీయుడు, ఒక పాకిస్థానీ మృతి
- మరో భారతీయుడితో పాటు ముగ్గురికి గాయాలు
- ఇరాన్ నుంచే దాడులు జరుగుతున్నాయని యూఏఈ వెల్లడి
- పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల ప్రభావమే ఈ ఘటన




## వందేభారత్ రైలులో పురుగుల భోజనం

- ఐఆర్‌సీటీసీకి భారీ జరిమానా
- పాట్నా-టాటానగర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో మార్చి 15న ప్రయాణించిన రితేశ్ కుమార్
- తమకు అందించిన భోజనంలోని పెరుగులో పురుగులు రావడంతో మేనేజర్‌కు ఫిర్యాదు
- దీనిని వీడియో తీసి సామాజిక మాధ్యమంలో పోస్టు చేసిన రితేశ్ కుమార్
- ఐఆర్‌సీటీసీకి రూ.10 లక్షలు, సంబంధిత కేటరింగ్ సంస్థకు రూ.50 లక్షల జరిమానా







## అమరావతిపై అసెంబ్లీలో తీర్మానం అనేది చంద్రబాబు ఆడుతున్న డ్రామా

- సజ్జల రామకృష్ణారెడ్డి
- అమరావతిపై తీర్మానం చేసేందుకు మండలిని ఎందుకు పిలవలేదన్న సజ్జల రామకృష్ణారెడ్డి
- గతంలో టెండర్లు ఖరారైన వాటికి మళ్లీ టెండర్లు పిలిచారని విమర్శ
- అమరావతి వెస్ట్ బైపాస్ వైసీపీ హయాంలోనే పూర్తి చేశామన్న సజ్జల

## వడ్డెర్లకు మైనింగ్ లీజులు





- మరో యువగళం హామీ నెరవేర్చిన లోకేశ్
- వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులు ఇచ్చేందుకు ఏపీ క్యాబినెట్ ఆమోదం
- యువగళం పాదయాత్రలో మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన హామీకి కార్యరూపం
- వడ్డెర సామాజికవర్గ ఆర్థిక, సామాజిక అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం
- విధివిధానాలతో త్వరలోనే జీవో జారీకి రంగం సిద్ధం

# అమరావతే శాశ్వత రాజధాని

**అమరావతిని శాశ్వత రాజధానిగా ప్రకటించడం కోసం అసెంబ్లీ తీర్మానానికి క్యాబినెట్ ఆమోదం**

- ఏపీ క్యాబినెట్ సమావేశం
- రాష్ట్రవ్యాప్తంగా 96 కొత్త కోర్టుల ఏర్పాటు, 1730 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్
- వడ్డెర సంఘాలకు క్వారీ లీజుల్లో ప్రాధాన్యత, రుసుముల్లో 50 శాతం రాయితీ
- రాష్ట్ర మంత్రిమండలి సమావేశం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం
- పురపాలికల్లో ఆస్తిపన్ను వడ్డీ బకాయిల పూర్తి మాఫీకి కీలక నిర్ణయం
- ప్రైవేట్ కోచింగ్ సంస్థల నియంత్రణకు కొత్త నిబంధనలకు మంత్రిమండలి ఆమోదం
- అమరావతిని శాశ్వత రాజధానిగా సుస్థిరం చేసేలా అసెంబ్లీలో తీర్మానం



**వార్త సంధ్య, అమరావతి, మార్చి 26 :**
ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, పరిపాలన సంస్కరణలే లక్ష్యంగా సుదీర్ఘంగా చర్చించి అనేక అంశాలను ఆమోదించారు. అమరావతిని శాశ్వత రాజధానిగా సుస్థిరం చేసేలా అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడం, న్యాయవ్యవస్థను బలోపేతం చేస్తూ 96 కొత్త కోర్టులు, 1730 ఉద్యోగాలను సృష్టించడం, వడ్డెర సామాజిక వర్గానికి క్వారీల్లో రిజర్వేషన్లు, ఆస్తిపన్ను వడ్డీ మాఫీ వంటి సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశం అనంతరం మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరాలు వెల్లడించారు. అమరావతి రాజధాని విషయంలో భవిష్యత్తులో ఎలాంటి మార్పులకు ఆస్కారం లేకుండా పటిష్టమైన చర్యలకు ప్రభుత్వం శ్రీకారం - మిగతా 2 లో

# సంపాదకీయం

## ట్రంప్ తగ్గినట్టేనా..?



నిన్నగాక మొన్న ఇరాన్‌ను పూర్తిగా తుడిచిపెట్టేస్తానంటూ భీకరగర్జనలు చేసిన అమెరికా అధ్యక్షుడు ఇంతలోనే చర్చల గురించి మాట్లాడటం, ఓ ఐదురోజులు దాడులు ఆపాలని నిర్ణయించడం ఆశ్చర్యం. ఎదుటిపక్షాన్ని దుంపనాశనం చేస్తున్న ఈ దశలో ఎవరూ ఆగరు, కాల్పుల విరమణకు తావేలేదు అన్నాడాయన ఎంతో అహంభావంతో వైట్‌హౌస్‌లో. కానీ, ఇంతలోనే ఆయన మాటతీరు మారిపోయింది. ఈ ఐదురోజుల విరామం వెనుక వ్యూహం ఉన్నదని, మరింత గట్టిగా కాటువేయడానికే కాలువెనక్కుతీసుకుంటున్నట్టు కనిపిస్తున్నాడని కొందరంటారు. గత ఏడాది జూన్‌లో ఇరాన్ అణుస్థావరాలమీద అమెరికా యుద్ధవిమానాలు దాడిచేసినప్పుడు అది అంతగా ప్రతిఘటించలేదు. దీనితో, ఇరాన్‌ను సులభంగా కబళించవచ్చునని ట్రంప్ భ్రమపడి ఉండవచ్చు. ఇప్పుడది చుక్కలు చూపిస్తూండటంతో, ఇరాన్‌మీద యుద్ధం స్వల్పకాలిక విహారయాత్ర కాదని అర్థమై, బయటపడే దారులకోసం వెతుకుతున్నాడని కొందరి వాదన. ఈ ఐదురోజుల విరామం నిజమేనా, నిలుస్తుందా అన్న అనుమానాలను అటుంచితే, మళ్ళీ అమెరికా దాడులంటూ మొదలైతే యుద్ధం ప్రభావంతో యావత్ ప్రపంచం సమీప భవిష్యత్తులో కోలుకోలేదన్న మాట వాస్తవం. ట్రంప్ ఎందుకు తగ్గారు? ఎవరికీ అంతుచిక్కడం లేదు. దాడిచేయమని చెప్పింది నువ్వేగా అంటూ పక్కనే ఉన్న తన రక్షణమంత్రి పీట్ హెగ్సెత్‌ను ఉద్దేశించి ట్రంప్ చేసిన వ్యాఖ్య ఆయన మానసికస్థితికి అద్దం పడుతోందని విశ్లేషకులు అంటున్నారు. ఇరాన్ ప్రతిఘటన ట్రంప్ లెక్కకు అందలేదన్నది వాస్తవం. గల్ఫ్‌దేశాలను దాడులతో ఉక్కిరిబిక్కిరిచేస్తూ, జలసంధిని గుప్పిట్లో పెట్టుకొని యావత్ ప్రపంచాన్ని ఇరాన్ ఒత్తిడికి గురిచేస్తోంది. 48గంటల్లో హోర్ముజ్‌ని పూర్తిగా వదిలిపెట్టకపోతే విద్యుత్ కేంద్రాలను పేల్చేస్తామన్న ట్రంప్ హెచ్చరికను సైతం ఇరాన్ తేలికగా తీసిపారేసింది. పశ్చిమాసియాలోని ప్రతీ కీలక సదుపాయం, చమురు క్షేత్రం సర్వనాశనమైపోతాయని తిరిగి హెచ్చరించింది. జలసంధిని విముక్తిచేయండని నాటో దేశాలను బతిమాలినా, బెదిరించినా, అవమానించినా ఫలితం లేకపోయింది. ఇరాన్ క్షిపణిసామర్థ్యాన్ని కూడా అమెరికా సరిగా అంచనావేయలేకపోయింది. నాలుగువేల కిలోమీటర్ల దూరంలో ఉన్న డీగో గార్సియాను కూడా అది ఢీకొట్టగలుగుతోంది, మరోపక్క ఇజ్రాయెల్ అణుకేంద్రం పక్కనే క్షిపణిని ప్రయోగించి దానికి నిద్రపట్టకుండా చేసింది. ఈ కొద్దిరోజుల యుద్ధానికే గల్ఫ్‌దేశాల్లో అన్ని రంగాలు దెబ్బతిని, భారీ నష్టాలను మూటగట్టుకొని, ట్రంప్‌మీద ఒత్తిడి పెంచడంతో ఆయన మళ్ళీ చర్చల గురించి మాట్లాడుతున్నారని కొందరి వాదన. ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ అమెరికాతో తాము చర్చలు జరపడం లేదని, ఎన్నిరోజులైనా యుద్ధం చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఇరాన్ ప్రకటించింది. నిజంగానే ఏదోదారిలో మంతనాలు ఒకవేళ మొదలైనా, కాల్పుల విరమణ కొనసాగిన పక్షంలో, చర్చలు సైతం మరికొంత కాలం జరగడం వినా, ఈ ఐదురోజుల్లోనే అవి ఫలప్రదమైపోతాయని ఎవరూ నమ్మరు. ఈ విరామాన్ని వాడుకొని చమురు మంటలను కాస్తంత చల్లార్చడం, ఇరాన్‌మీద ముప్పేటదాడికి సమస్త సైన్యాన్నీ మోహరించి, మారణాస్త్రాలను సంసిద్ధం చేసుకోవడం ఆయన లక్ష్యం కావచ్చు. చర్చల ముసుగులో యుద్ధం చేయడం ఆయనకు అలవాటు. గత ఏడాది చర్చలు పూర్తిగా ఫలప్రదమైనా కూడా ఆయన ఇరాన్‌మీద విరుచుకుపడ్డాడు. మొన్న ఫిబ్రవరిలో ఒకపక్క జెనీవాలో మాటలు సాగుతూంటే, మరోపక్క ఈయన యుద్ధసన్నాహాలు చేసుకున్నాడు, అవి ముగిసిన రెండోరోజునే ఖమేనీ సహా సీనియర్ నాయకులను హతమార్చాడు. కాస్తంత విరామాన్ని ప్రకటించినంత మాత్రాన యుద్ధం కొలిక్కివచ్చేస్తుందని నమ్మడం కష్టం. ఇరాన్ యుద్ధం కోసం రెండువందల బిలియన్ డాలర్లు కావాలని అమెరికన్ కాంగ్రెస్‌ను ఆయన ఇప్పటికే అడిగాడు. దాదాపు రెండులక్షలమంది అమెరికన్ సైనికులు ఇరాక్‌లో ఉంటూ, యుద్ధం పతాకస్థాయికి చేరిన దశలో కూడా అప్పటి అధ్యక్షుడికి ఇందులో సగం కూడా అవసరపడలేదు. ఇరాన్ మీద సుదీర్ఘయుద్ధానికి ట్రంప్ సిద్ధపడుతున్నాడు. అణ్వాయుధాలను వదులుకోవడానికి ఇరాన్ ప్రస్తుత నాయకత్వం కూడా అంగీకరించనందున ఆ దేశాన్ని దుంపనాశనం చేయవలసి వచ్చిందని చెప్పడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నాడు. గాజాను మించిన ఘోరాలను, మరో మారణకాండను మిగతా ప్రపంచం కళ్ళప్పగించి చూడబోతోంది.

## విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం

**మొదటిపేజీ తరువాయి** – తెలంగాణలో విద్య, వైద్య రంగాలకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ రెండు రంగాలకు కేటాయించిన నిధుల్లో ఒక్క రూపాయి కూడా కోత విధించే ప్రసక్తే లేదని, అవసరమైతే మరిన్ని నిధులు కేటాయిస్తామని అసెంబ్లీ వేదికగా హామీ ఇచ్చారు. గురువారం శాసనసభలో పద్దులపై జరిగిన చర్చకు ఆయన సమాధానమిచ్చారు. రాష్ట్రంలోని 35 మెడికల్ కాలేజీలకు అనుబంధంగా ఉన్న బోధనాసుపత్రులకు రోగులు వెళ్లడం లేదని, అక్కడ వైద్యుల కొరత ఉందని సీఎం అంగీకరించారు. ఈ ఆసుపత్రులను బలోపేతం చేసేందుకు ఆరోగ్యశ్రీ రోగులను అక్కడికి రిఫర్ చేసే ప్రతిపాదనను పరిశీలిస్తున్నామన్నారు. వాటి పాలనా పర్యవేక్షణకు గ్రూప్-1 స్థాయి అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. అల్వాల్, ఎల్బీనగర్, సనత్‌నగర్‌లోని టిమ్స్ ఆసుపత్రులను సూపర్ స్పెషాలిటీలుగా మారుస్తామని, రూ. 3,000 కోట్లతో ఉస్మానియాకు కొత్త భవనం నిర్మిస్తామని ప్రకటించారు. సీఎం సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) దరఖాస్తులను ఆన్‌లైన్ చేసి అక్రమాలకు అడ్డుకట్ట వేశామని, ఇప్పటివరకు రూ. 2,046 కోట్లు విడుదల చేశామని చెప్పారు. కులగణన సమాచారం ఆధారంగా రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు 'ఇందిరమ్మ జీవిత బీమా' పథకాన్ని అందించి భరోసా కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

## సర్కారీ బడుల్లో ఇక చేపల కూర





**మొదటిపేజీ తరువాయి** – తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రేవంత్ రెడ్డి సర్కార్ ఒక తీపి కబురు అందించింది. ఇప్పటికే మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా సన్నబియ్యంతో పాటు పౌష్టికాహారం అందిస్తుండగా, ఇకపై ఆ మెనూలో చేపల కూరను కూడా చేర్చనున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అసెంబ్లీలో వెల్లడించారు. సభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ ఈ ప్రకటన చేశారు. విద్యార్థులకు మరింత నాణ్యమైన పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. "మధ్యాహ్న భోజన పథకంలో చేపల కూరను అందిస్తాం. ఈ అంశంపై ఇప్పటికే కేబినెట్‌లో చర్చించాం" అని ఆయన వివరించారు. పిల్లల భద్రతను దృష్టిలో ఉంచుకుని, వారి కోసం ప్రత్యేకంగా 'తిలాపియా' అనే జాతి చేపలను పెంచనున్నట్లు మంత్రి తెలిపారు. "ఈ చేపకు మధ్యలో ఒక్కటే వెన్నుముల్లు ఉంటుంది. కాబట్టి పిల్లలు ఎలాంటి ఇబ్బంది లేకుండా తినవచ్చు. వీటిని ప్రత్యేకంగా పెంచి విద్యార్థులకు అందిస్తాం" అని శ్రీహరి పేర్కొన్నారు. రాష్ట్రంలో బలమైన పశుసంపద ఉందని, గుడ్ల ఉత్పత్తిలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని ఆయన గుర్తుచేశారు. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడంతో పాటు, గ్రామస్థాయిలో క్రీడలను బలోపేతం చేసేందుకు కూడా ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని మంత్రి తెలిపారు.

# అమరావతే శాశ్వత రాజధాని

**మొదటిపేజీ తరువాయి** – చుట్టింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014లోని సెక్షన్ 5ను సవరించాలని కేంద్రాన్ని కోరుతూ రాష్ట్ర అసెంబ్లీలో ప్రత్యేక తీర్మానం చేయడానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ సవరణ ద్వారా సెక్షన్ 5(2)లో "ఎట్ అమరావతి" అనే పదాన్ని, అలాగే అమరావతి అంటే ఏపీసీఆర్‌డీఏ చట్టం కింద నోటిఫై చేసిన ప్రాంతం అని స్పష్టంగా చేర్చాలని ప్రతిపాదించారు. గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో సృష్టించిన గందరగోళం పునరావృతం కాకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. రాజకీయ కక్ష సాధింపులతో రాజధానిని మార్చే దుశ్చర్యలకు పాల్పడకుండా, అమరావతిని శాశ్వత రాజధానిగా, ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పార్థసారథి వివరించారు.

**న్యాయవ్యవస్థ బలోపేతం దిశగా కీలక అడుగు**

రాష్ట్రంలో పేరుకుపోయిన కేసుల భారాన్ని తగ్గించి, ప్రజలకు సత్వర న్యాయం అందించే లక్ష్యంతో న్యాయవ్యవస్థను బలోపేతం చేసేందుకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. హైకోర్టు ప్రతిపాదన మేరకు రాష్ట్రవ్యాప్తంగా 96 కొత్త కోర్టులను (అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్, సివిల్ జడ్జ్ కోర్టులు) ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ కోర్టుల నిర్వహణకు అవసరమైన 1,730 కొత్త పోస్టుల సృష్టికి కూడా ఆమోదం తెలిపారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ప్రతి 10 లక్షల జనాభాకు 50 మంది న్యాయమూర్తులు ఉండాలనే నిబంధన, ఐదేళ్లకు మించి కేసులు పెండింగ్‌లో ఉండకూడదనే ఆదేశాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. 2019లో ఒక్కో జడ్జిపై 963 కేసుల భారం ఉండగా, 2025 నాటికి అది 1,474 కేసులకు పెరిగిన విషయాన్ని ప్రభుత్వం ప్రస్తావించింది. ఈ 1,730 పోస్టులను త్వరలో విడుదల చేసే జాబ్ క్యాలెండర్‌లో చేర్చే అవకాశాలను పరిశీలించాలని సీఎం ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.

**వడ్డెరలకు చేయూత.. బీసీ వర్గాలకు ప్రోత్సాహం**

బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం, వడ్డెర సామాజిక వర్గానికి ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు చారిత్రక నిర్ణయం తీసుకుంది. వడ్డెర సంఘాలకు క్వారీ లీజులను ప్రాధాన్యత ప్రాతిపదికన కేటాయించడంతో పాటు, ప్రీమియం, సీనరేజ్ ఫీజులో 50% రాయితీ ఇవ్వడానికి రూపొందించిన మార్గదర్శకాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు క్వారీల్లో 15 శాతం వారికి రిజర్వ్ చేయనున్నారు. అనాదిగా మట్టి, రాతి పనులపై ఆధారపడి జీవిస్తున్న వారి వృత్తిని ప్రోత్సహించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని, అవసరమైతే వారికి పరికరాల కొనుగోలుకు ఆర్థిక సహాయం అందించేలా కూడా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారని మంత్రి పేర్కొన్నారు.

**సాగునీటి ప్రాజెక్టులకు నిధులు.. కీలక అనుమతులు**

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పూర్తిపై ప్రభుత్వం దృష్టి సారించింది. హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు ఫేజ్-1లో మిగిలిపోయిన పనులను పూర్తి చేయడానికి, పొంగనూరు బ్రాంచ్ కెనాల్ నిర్మాణంలో పెరిగిన అంచనా వ్యయానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. కర్నూలు జిల్లాలోని గురు రాఘవేంద్ర ప్రాజెక్ట్ కింద 7 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ల నిర్వహణకు రూ.4.40 కోట్లు మంజూరు చేసింది. పోలవరం నిర్వాసిత కుటుంబాలకు పునరావాసం కోసం భూసేకరణలో భాగంగా భూమి ధరను ఎకరాకు రూ.4.20 లక్షలకు పెంచారు. దీనివల్ల రైతులకు ఎకరాకు రూ.12 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు పరిహారం అందనుంది. ఇందుకోసం రూ.565 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు.

**ఇంధన రంగంలో భారీ సంస్కరణలు, భూ కేటాయింపులు**

ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధించే లక్ష్యంతో క్యాబినెట్ పలు నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రంలో పైపుడ్ నేచురల్ గ్యాస్ (పీఎన్‌జీ) వినియోగాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించింది. దీపం పథకం కింద ఇచ్చే రూ.2,400 సబ్సిడీని పీఎన్‌జీ కనెక్షన్ తీసుకున్న వారికి కూడా డీబీటీ ద్వారా ఆరు వాయిదాల్లో అందించనున్నారు. నంద్యాల జిల్లాలో విండ్ పవర్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ఎకోరియన్ ఎనర్జీ సంస్థకు ప్రభుత్వ భూములను లీజుకు కేటాయించారు. అలాగే కడప, కర్నూలు జిల్లాల్లో 1000 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ పార్కుల ఏర్పాటుకు భూ కేటాయింపులకు ఆమోదం తెలిపారు.

**ఆస్తిపన్ను వడ్డీ మాఫీ.. కోచింగ్ సెంటర్లపై నియంత్రణ**

ప్రజలకు ఊరట కల్పిస్తూ పురపాలక, నగరపాలక సంస్థల పరిధిలో ఆస్తిపన్ను బకాయిలపై పేరుకుపోయిన వడ్డీని ఒకేసారి మాఫీ చేయడానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఇది వర్తిస్తుంది. దీనివల్ల 123 మున్సిపాలిటీల్లో రూ.2,409 కోట్ల బకాయిల వసూలు సులభతరం అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు, విద్యార్థుల భద్రత, మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని "ఆంధ్రప్రదేశ్ కోచింగ్ ఇన్‌స్టిట్యూషన్స్ (రెగ్యులేషన్ అండ్ కంట్రోల్) రూల్స్-2026" ముసాయిదాకు ఆమోదం తెలిపారు. దీని ప్రకారం అన్ని కోచింగ్ సెంటర్లు తప్పనిసరిగా రిజిస్టర్ చేసుకోవాలి, కనీస మౌలిక సదుపాయాలు, భద్రతా ప్రమాణాలు పాటించాలి, విద్యార్థులకు కౌన్సిలింగ్ సేవలు అందించాలి. ఇవే కాకుండా ఎస్ఆర్ఎం యూనివర్సిటీ భవన నిర్మాణానికి అనుమతి, పలు చోట్ల భూ కేటాయింపులు వంటి ఇతర నిర్ణయాలను కూడా మంత్రిమండలి ఆమోదించింది.

# వడ్డెర్లకు మైనింగ్ లీజులు



**మొదటిపేజీ తరువాయి** – రాష్ట్రంలోని వడ్డెర సామాజికవర్గ అభ్యున్నతికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమైన ముందడుగు వేసింది. వారి కులవృత్తిని ప్రోత్సహించి, ఆర్థికంగా చేయూతనిచ్చే లక్ష్యంతో వడ్డెర కో-ఆపరేటివ్ సొసైటీలకు ప్రభుత్వ కొండ పోరంబోకు భూముల్లో మైనింగ్ లీజులు కేటాయించాలని నేడు ఏపీ క్యాబినెట్ మంత్రివర్గం నిర్ణయించింది. మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తన యువగళం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీని నెరవేర్చే క్రమంలో ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. గతంలో లోకేశ్ పాదయాత్ర చేస్తున్న సమయంలో పలుచోట్ల వడ్డెర సామాజికవర్గానికి చెందిన సోదరులు ఆయన్ను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. తమ కులవృత్తి అయిన రాళ్లు కొట్టడం, మట్టి పనులు చేసుకుని జీవించేందుకు ప్రభుత్వ ఆధీనంలోని కొండ పోరంబోకు భూముల్లో మైనింగ్ లీజులు కల్పిస్తే తమకు జీవనోపాధి లభిస్తుందని విన్నవించారు. వారి వినతికి సానుకూలంగా స్పందించిన లోకేశ్, తాము అధికారంలోకి రాగానే తప్పకుండా న్యాయం చేస్తామని అప్పట్లో భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం, ఇటీవలి కేబినెట్ సమావేశంలో మంత్రి లోకేశ్ ఈ అంశాన్ని ప్రతిపాదనగా తీసుకువచ్చారు. వడ్డెర సోదరుల సామాజిక, ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. ఈ ప్రతిపాదనపై నేడు సమగ్రంగా చర్చించిన మంత్రివర్గం, వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులు కేటాయించేందుకు ఆమోదం తెలిపింది. ఇందుకు సంబంధించిన పూర్తిస్థాయి మార్గదర్శకాలు, విధివిధానాలతో త్వరలోనే ప్రభుత్వం అధికారికంగా జీవో (ప్రభుత్వ ఉత్తర్వు) జారీ చేయనుంది. యువగళం పాదయాత్రలో ప్రతిరోజూ వివిధ వర్గాల ప్రజలతో సమావేశమై వారి సమస్యలను లోకేశ్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు, పాదయాత్రలో వివిధ సామాజికవర్గాలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారు. ఈ నిర్ణయం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వేలాది వడ్డెర కుటుంబాలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి.

# అమరావతిపై అసెంబ్లీలో తీర్మానం అనేది చంద్రబాబు ఆడుతున్న డ్రామా

**మొదటిపేజీ తరువాయి** – ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు కూటమి ప్రభుత్వం అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తుండటాన్ని వైసీపీ తీవ్రంగా తప్పుబట్టింది. ఈ పరిణామాలపై ఆ పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శలు గుప్పించారు. అసెంబ్లీలో తీర్మానం చేయడం అనేది కేవలం ప్రజలను మభ్యపెట్టడానికి చంద్రబాబు ఆడుతున్న 'డ్రామా' అని ఆయన అభివర్ణించారు. కేవలం అసెంబ్లీని మాత్రమే ఎందుకు సమావేశపరుస్తున్నారని, మండలిని ఎందుకు పిలవలేదని ఆయన ప్రశ్నించారు. రాజధానిని ఒక 'శాశ్వత కామధేనువు'గా మార్చుకుని చంద్రబాబు అక్కడ అవినీతి యజ్ఞం చేస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో టెండర్లు ఖరారైన పనులకు మళ్లీ కొత్తగా టెండర్లు పిలవడం, డిజైన్ల పేరుతో రూ. 400 కోట్లు ఖర్చు చేయడం వెనుక పెద్ద గూడుపుఠాణి ఉందని ఆరోపించారు. జగన్ గారు ఎప్పుడూ అమరావతికి వ్యతిరేకం కాదని, అందుకే అధికారంలోకి రాకముందే అక్కడ ఇల్లు కట్టుకున్నారని గుర్తు చేశారు. తాము ప్రశ్నిస్తోంది కేవలం అక్కడ జరుగుతున్న దోపిడీ, పారదర్శకత లేని పనుల గురించేనని అన్నారు. రాజధాని కనెక్టివిటీ కోసం వెస్ట్ బైపాస్ వంటి పనులను వైసీపీ హయాంలోనే పూర్తి చేశామని, కానీ ఇప్పుడు చంద్రబాబు కేవలం అప్పులు తెచ్చి మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల రూపంలో కమీషన్లు కొట్టేస్తున్నారని ఆరోపించారు. రైతులకు ఇచ్చిన ప్లాట్లను అభివృద్ధి చేయకుండా, కేవలం తన సొంత ఇంటి నిర్మాణాన్ని మాత్రమే జోరుగా సాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. అమరావతి పేరుతో రాష్ట్ర భవిష్యత్తును చీకట్లోకి నెడుతున్నారని, ప్రజల సొమ్మును పీల్చి పిప్పి చేస్తున్నారని సజ్జల రామకృష్ణారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

# రాజీవ్ ఆరోగ్యశ్రీని రూ.10 లక్షలకు పెంచాం

**మొదటిపేజీ తరువాయి** –

సీఎం అన్నారు. బీఆర్ఎస్ హయాంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద నెలకు రూ.52 కోట్ల ఖర్చు చేస్తే తమ ప్రభుత్వం ప్రతీనెలా రూ.89 కోట్లు వెచ్చిస్తోందని తెలిపారు.

**రాజీవ్ ఆరోగ్యశ్రీని రూ.10 లక్షలకు పెంచాం :** గతంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల విషయంలో అవినీతి జరిగిందని సీఎం ఆరోపించారు. రూ.2046 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. 27 నెలల్లో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామని, టీచింగ్ కాలేజీలకు రోగులు వెళ్లట్లేదని, రాజీవ్ ఆరోగ్యశ్రీని రూ.10 లక్షలకు పెంచామని, టీచింగ్ కాలేజీల నిర్వహణ, గ్రూప్ 1 అధికారులకు అప్పగిస్తామని, ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకువచ్చామని వివరించారు.


**సూచనలు, సలహాలు ఇస్తే స్వీకరిస్తాం :** విదేశాల్లో నిపుణులైన వైద్యుల సేవలను తమ ప్రభుత్వం ఉపయోగించుకోవాలని ఆలోచిస్తుందని రేవంత్ రెడ్డి చెప్పారు. గోషామహల్‌లో 30 ఎకరాల్లో రూ.3వేల కోట్లతో ఉస్మానియా ఆస్పత్రి నిర్మిస్తున్నామని, ఉస్మానియా ఆస్పత్రి పనులు వేగంగా జరిగేందుకు చర్యలు తీసుకున్నామని గుర్తు చేశారు. ప్రతిరోజు మెడికల్, హెల్త్ విభాగాల్లో సవాళ్లు ఎదురవుతాయని, తమ ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇస్తే స్వీకరిస్తామని తెలిపారు. విద్యా, పేదల వైద్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, వైద్యానికి నిధులు కేటాయించి రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని సీఎం తెలిపారు. భవిష్యతులో వైద్యశాఖలో సంస్కరణలు తీసుకురాబోతున్నామని, సభలో సభ్యులు ఇచ్చే సలహాలను స్వీకరిస్తామని, విద్య అందుబాటులో ఉన్నా నాణ్యమైన విద్య లేదని పేర్కొన్నారు. పేదల విద్య, వైద్యం విషయంలో ఒక్క రూపాయి కూడా కోత విధించమని, అవసరమైతే మరిన్ని నిధులు ఇస్తామని హామీ ఇచ్చారు. "రాజీవ్ ఆరోగ్యశ్రీ బకాయిలు గత ప్రభుత్వం నుంచి వచ్చాయి. ఆ భారాన్ని మోస్తూనే రాజీవ్ ఆరోగ్యశ్రీని రూ 5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాం. గత ప్రభుత్వం నుంచి మాకు వారసత్వంగా వచ్చిన భారం రూ.600.27 కోట్లు. అందులో ప్రభుత్వం ఆస్పత్రులకు రూ.240.11 కోట్లు, ప్రైవేటు ఆస్పత్రులకు రూ.360.16 కోట్ల బకాయిలు ఉన్నాయి. ఇప్పటివరకు రూ.2408.51 కోట్లు మన ప్రభుత్వం చెల్లించింది. ప్రభుత్వ ఆస్పత్రులకు రూ.927 కోట్లు చెల్లించాం. ప్రైవేటు ఆస్పత్రులకు రూ.1,480 కోట్లు చెల్లించాం. ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకొచ్చాం. గతంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల విషయంలో అవినీతి జరిగింది. సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎలా దుర్వినియోగం జరిగిందో విచారణ జరుగుతోంది"

## అబుదాబిపై ఇరాన్ క్షిపణి దాడి .. శకలాలు మీద పడి భారతీయుడి మృతి



**మొదటిపేజీ తరువాయి** – పశ్చిమాసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలు విషాదానికి దారితీశాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) రాజధాని అబుదాబిలో గురువారం జరిగిన ఓ ఘటనలో ఒక భారత జాతీయుడు ప్రాణాలు కోల్పోయారు. మరొక భారతీయుడు గాయపడ్డారు. గగనతలంలో పేల్చివేసిన బాలిస్టిక్ క్షిపణికి చెందిన శకలాలు జనావాసాలపై పడటంతో ఈ ఘోరం జరిగింది. ఈ దుర్ఘటనలో మొత్తం ఇద్దరు మరణించగా, మరో ముగ్గురు గాయపడ్డారు. ఈ ఘటనపై అబుదాబి మీడియా ఆఫీస్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. యూఏఈ గగనతల రక్షణ వ్యవస్థలు ఓ బాలిస్టిక్ క్షిపణిని విజయవంతంగా అడ్డగించి కూల్చివేశాయని తెలిపింది. అయితే, ఆ క్షిపణి శకలాలు అబుదాబిలోని స్వీహాన్ వీధిలో పడ్డాయని పేర్కొంది. ఈ ప్రమాదంలో ఒక భారత, ఒక పాకిస్థాన్ జాతీయుడు మరణించారని ధృవీకరించింది. గాయపడిన ముగ్గురిలో ఒక యూఏఈ, ఒక జోర్డాన్, ఒక భారత జాతీయుడు ఉన్నారని, వారికి చికిత్స అందిస్తున్నామని వివరించింది. ఈ ఘటనలో పలు వాహనాలు కూడా ధ్వంసమయ్యాయి. పశ్చిమాసియాలో ఫిబ్రవరి 28 నుంచి మొదలైన ఘర్షణల పర్యవసానంగానే ఈ దాడులు జరుగుతున్నాయని తెలుస్తోంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా జరిపిన దాడుల్లో ఇరాన్ అత్యున్నత నేత అయతొల్లా అలీ ఖమేనీతో పాటు పలువురు సైనిక ఉన్నతాధికారులు మరణించారు. దీనికి ప్రతీకారంగా ఇరాన్.. పశ్చిమాసియాలోని అమెరికా, ఇజ్రాయెల్ స్థావరాలు, వారి మిత్రదేశాలపై క్షిపణులు, డ్రోన్లతో దాడులకు దిగుతోంది. ఇరాన్ నుంచి వస్తున్న క్షిపణి, డ్రోన్ ముప్పులను తమ గగనతల రక్షణ వ్యవస్థలు సమర్థవంతంగా ఎదుర్కొంటున్నాయని యూఏఈ రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. వినిపిస్తున్న భారీ శబ్దాలు క్షిపణులను అడ్డగించడం వల్లే వస్తున్నాయని స్పష్టం చేసింది. ఈ ఘటనపై ప్రజలు అనవసరపు వదంతులను నమ్మవద్దని, కేవలం అధికారిక వర్గాల నుంచి వచ్చే సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని అబుదాబి అధికారులు విజ్ఞప్తి చేశారు.

## వందేభారత్ రైలులో పురుగుల భోజనం



**మొదటిపేజీ తరువాయి** – ఒక ప్రయాణికుడి ఫిర్యాదు నేపథ్యంలో, రైల్వే మంత్రిత్వ శాఖ ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సీటీసీ)పై రూ. 10 లక్షల జరిమానా విధించింది. మార్చి 15న పాట్నా-టాటానగర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో అందించిన ఆహార నాణ్యతపై ఒక ప్రయాణికుడు చేసిన ఫిర్యాదును తీవ్రంగా పరిగణించిన ఇండియన్ రైల్వేస్ ఐఆర్‌సీటీసీపై భారీ జరిమానా విధించింది. రితేశ్ కుమార్ మార్చి 15న పాట్నా-టాటానగర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణించారు. ఆ సమయంలో తమకు అందించిన భోజనంలోని పెరుగులో పురుగులు రావడంతో ఆయన మేనేజర్‌ను పిలిచి ఫిర్యాదు చేశారు. రైలు సిబ్బంది ఆ భోజనాన్ని పరిశీలించారు. రితేశ్ ఈ ఉదంతాన్ని వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. దీనిపై రైల్వే మంత్రిత్వ శాఖ స్పందించింది. ఐఆర్‌సీటీసికి రూ.10 లక్షల జరిమానా విధించడంతో పాటు, సంబంధిత కేటరింగ్ సర్వీస్ ప్రొవైడర్‌పై రూ.50 లక్షల జరిమానా విధించింది. అలాగే కాంట్రాక్టును రద్దు చేసినట్లు తెలిపింది. ప్రయాణికుల భద్రత, నాణ్యతే తమ ప్రధాన ప్రాధాన్యతలని ఇండియన్ రైల్వేస్ స్పష్టం చేసింది. కాగా, ఇండియన్ రైల్వేస్ తన రైళ్లలో ప్రతి సంవత్సరం దాదాపు 58 కోట్ల భోజనాలను అందిస్తోందని, అధిక ఛార్జీలకు సంబంధించిన ఫిర్యాదులతో సహా, ఫిర్యాదులు సగటున 0.0008 శాతం మాత్రమే ఉన్నాయని రైల్వే మంత్రిత్వ శాఖ తెలిపింది.

## చంగల గురునాధం ను పరామర్శించిన మంద కృష్ణ మాదిగ



భద్రాద్రి జిల్లా బ్యూరో, మార్చి 26 (వార్త సంధ్య) : ఇటీవలే రోడ్డు ప్రమాదం లో గాయపడిన ఏంఆర్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి చంగల గురునాధం ను గురువారం నాడు మంద కృష్ణ మాదిగ ఆయన ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన గురునాధం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు తగరం నరసింహ మాదిగ, జాతీయ నాయకులు వేపూరి వెంకటేశ్వరావు మాదిగ, జిల్లా ఇంచార్జి ములకలపల్లి రవి పాల్గొన్నారు. అలాగే జిల్లా నాయకులు కొత్తపల్లి సోమయ్య, ఇసంపల్లి కృష్ణ, దేపంగి రమణయ్య, రాయల శ్రీహరి, సలిగంటి బాబు మాదిగ, దాసరి శ్రీనివాస్, దాసరి సారధి, మండల అధ్యక్షులు దెబ్బేందెల సాయి కుమార్, సీనియర్ నాయకులు మోదుగు ఆదాము, మోదుగు ప్రభాకర్, వేల్పుల నరసింహారావు తదితరులు హాజరయ్యారు.

## భద్రాచలంలో శ్రీరామనవమి వేడుకలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

**డ్రోన్ కెమెరాలు, సీసీటీవీల పర్యవేక్షణలో భద్రాచలం పట్టణం**

**భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా 2000 మంది పోలీసులతో ప్రత్యేక నిఘా**

**ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన చర్యలు**

**మీడియా తో భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**





భద్రాద్రి జిల్లా బ్యూరో, మార్చి 26 (వార్త సంధ్య) : శుక్రవారం నాడు జరగనున్న భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం,శనివారం నాడు జరగనున్న పట్టాభిషేకం మహోత్సవాలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పేర్కొన్నారు.ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ప్రత్యేక బృందాలతో పటిష్టమైన నిఘా ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. సుమారుగా రెండు వేల మంది పోలీసులతో ఇతర శాఖల అధికారుల తో సమన్వయం పాటిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భక్తుల కొరకు ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్ మరియు ఆన్లైన్ లింకును రూపొందించడం జరిగిందని తెలిపారు. భద్రాచలం పట్టణం మొత్తం డ్రోన్ కెమెరాలు, సీసీటీవీ లతో నిరంతర పర్యవేక్షణలో ఉంటుందని తెలిపారు. భద్రాచల పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు ఈ రెండు రోజులపాటు పోలీసు వారు విధించే ట్రాఫిక్ ఆంక్షలను పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు.

## బీసీ విద్యార్థి సమాఖ్య గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీగా శివమణి గౌడ్ వల్లాల నియామకం



హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య ). మార్చి 26 : బీసీ విద్యార్థుల హక్కుల సాధనలో మరో కీలక అడుగుగా, బీసీ నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శివమణి గౌడ్ వల్లాలను బీసీ విద్యార్థి సమాఖ్య గ్రేటర్ హైదరాబాద్ స్టూడెంట్ వింగ్ జనరల్ సెక్రటరీగా నియమించారు. ఈ నియామకాన్ని అసోసియేషన్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ భారత్ కుమార్ గవ్వల ప్రకటించారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఆశీస్సులు అందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శివమణి గౌడ్ వల్లాల మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. బీసీ విద్యార్థుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడే నాయకుల మార్గదర్శకత్వంలో పనిచేయడం గౌరవంగా భావిస్తున్నానన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బీసీ విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు కట్టుబడి పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా ఫీజు రీయింబర్స్‌మెంట్, హాస్టల్ వసతులు, విద్యా అవకాశాల విస్తరణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. “డైనమిక్ నాయకత్వం ప్రేరణతో దీజూఖీను మరింత బలోపేతం చేసి, విద్యార్థుల గొంతుకగా నిలుస్తాను. వారి హక్కుల సాధన కోసం ముందుండి పోరాడుతాను” అని శివమణి గౌడ్ వల్లాల తెలిపారు. ఈ నియామకం పట్ల బీసీ సంక్షేమ సంఘం నాయకులు, విద్యార్థి వర్గాలు హర్షం వ్యక్తం చేస్తూ, శివమణి గౌడ్ వల్లాలకు శుభాకాంక్షలు తెలిపారు.

## డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు కీలకం వైరా ఏసీపీ సారంగపాణి



ఖమ్మం జిల్లా ప్రతినిధి, మార్చి 26 (వార్తా సంధ్య) : డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు చాలా కీలకమైనదని, కంటి చూపు బాగుంటేనే వాహనాన్ని సమర్థవంతంగా నడపగలుగుతారని వైరా ఏసీపీ సారంగపాణి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కొనసాగుతున్న అరైవ్ అలైవ్ మూడోవ విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా.. వైరా ఏసీపీ పర్యవేక్షణలో తల్లాడ హైవే లో వెళ్తున్న భారీ వాహనాల డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు ఎల్ వి ప్రసాద్ ఐ హాస్పిటల్ సహకారంతో తల్లాడ పోలీస్ స్టేషన్లో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో, లారీ, ట్రాక్టర్, కారు డ్రైవర్లకు రోడ్డు భద్రతలో పాటించాల్సిన నియమాలపై సమగ్రంగా వివరించారు. ఈ శిబిరం ద్వారా 110 మందికి పైగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు ఇచ్చారు. వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం సహజమని, క్రమం తప్పకుండా కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకుని తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని తెలిపారు. చాలా మంది డ్రైవర్లు కంటి చూపును అశ్రద్ధ చేస్తున్నారనే ఉద్దేశంతో కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైరా ఇన్స్పెక్టర్ వెంకటప్రసాద్, ఎస్సై వెంకటకృష్ణ లు పాల్గొన్నారు.

## బాటిల్స్‌లో ఇంధనం విక్రయించకూడదు..



తిరువూరు, మార్చి 26(వార్త సంధ్య):- ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం : తిరువూరు పట్టణంలోని శ్రీవెంకటేశ్వర ఫిల్లింగ్ స్టేషన్ కంచి సీతారా మయ్య పెట్రోల్ బంక్‌లను పరిశీలించిన ఆర్డీవో ఏ కుమార్..ఈ సందర్భంగా ఆర్డీవో బంకుల నిర్వాహకులకు పలు ఆదేశాలు ఇచ్చారు. బాటిల్స్‌లో ఇంధనం విక్రయించకూడదని, అలాగే ఆయిల్ కంపెనీలకు సమయానికి డీడీలు చెల్లిస్తూ తగినంత ఇంధన నిల్వలు ఉంచాలని సూచించారు.ఇంధన కొరతపై వస్తున్న పుకార్లను నమ్మవద్దని ప్రజలకు సూచిస్తూ అవగాహన కల్పించారు.ఈ కార్యక్ర మంలో డిటి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మీ భద్రత మా లక్ష్యం

**భద్రత ప్రమాణాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు**

**మధిర రోడ్డు భద్రత కార్యక్రమంలో ఏసీపీ సారంగపాణి**




మధిర మున్సిపాలిటీ, మార్చ్ 26 (వార్తా సంధ్య) : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలలో ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకుండా సురక్షితంగా గమ్యం చేరడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖ నిర్వహిస్తున్న “అరైవ్ ఆలైవ్” మూడోవ విడత రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా మధిర రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సర్పంచ్ లతో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న వైరా ఏసీపీ మాట్లాడుతూ..రోడ్డు భద్రత నియమాలపైన అవగాహన లోపం వల్ల రోడ్డు ప్రమాదాలు అధిక సంఖ్యలో జరుగుతున్నాయన్నారు. నిర్ణీత వేగ పరిమితిని పాటించడం ద్వారా మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా రక్షించవచ్చని అన్నారు. నిర్లక్ష్య డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం లేకపోవడం, ఓవర్ టేక్ వంటి కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు. మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం ప్రమాదకరమన్నారు. “సురక్షిత ప్రయాణం -- సంతోషకర గమ్యం” అనే లక్ష్యంతో అందరూ కలిసి పని చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అదేవిదంగా గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు. జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. ‘అరైవ్ అలైవ్’ కార్యక్రమంలో భాగంగా గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, ఫంక్షన్ హాళ్లు వంటి చోట్ల ప్రజలను నేరుగా కలుసుకుని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. రోడ్డు భద్రత అనేది పోలీసుల ఒక్కరి బాధ్యత కాదని, సమాజం మొత్తంగా ముందుకు వస్తేనే ప్రమాదాలను తగ్గించగలమని అన్నారు. ‘అరైవ్ అలైవ్’ ఒక ఉద్యమంగా మారాలని, ఈ కార్యక్రమాన్ని కేవలం ఒక అవగాహన కార్యక్రమంగా కాకుండా, ప్రజా ఉద్యమంగా మార్చాలన్నదే పోలీస్ శాఖ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి వ్యక్తి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, ఇతరులను కూడా ప్రోత్సహిస్తేనే నిజమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర రూరల్ ఇన్స్పెక్టర్ మధు, ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్సై లక్ష్మి భార్గవి పాల్గొన్నారు.

## మూగజీవాలకు నీటి కొరత లేకుండా చర్యలు...



తిరువూరు, మార్చి 26(వార్త సంధ్య):- ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం : ఎ. కొండూరు మండలం పోలిసెట్టిపాడు గ్రామశీ వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో మండలంలో మూగజీవాలకు నీటి కొరత లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ఎం.పీ.డీ.వో.బొజ్జగని శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. గురువారం ఎ.కొండూరు మండలంలోని పోలిశెట్టి పాడు గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) ద్వారా నిర్మించిన మూగజీవాల నీటి తొట్టెను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో పశువులు, ఇతర మూగజీవాలు తీవ్రంగా. ఇబ్బందులు పడకుండా గ్రామాల్లో ఏర్పాటు చేసిన నీటి తొట్లను ఎప్పటికప్పుడు నీటితో నింపి ఉంచాలని సూచించారు. ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయడం కంటే డైరెక్ట్ పంపింగ్ విధానంలో శుద్ధమైన నీటిని తొట్టెలలో నింపేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు.గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది తరచూ పరిశీలనలు నిర్వహిస్తూ నీటి తొట్టెల వద్ద పరిశుభ్రత పాటించాలని, అవసరమైతే మరిన్ని తాగునీటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఎంపీడీవో సూచించారు. మండలంలోని ఇతర గ్రామాల్లో కూడా మూగజీవాలకు నీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవా లని ఆయన అధికారులను అప్రమత్తం చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సుందర్‌లాల్, పోలిశెట్టి పాడు గ్రామ సర్పంచ్ బి. చిట్టిబాబు, పంచా యతీ శాఖ అధికారులు, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ తిరువూరు ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు..




తిరువూరు, మార్చి 26(వార్త సంధ్య):- ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం : లయన్స్ క్లబ్ ఆఫ్ తిరువూరు ఆధ్వర్యంలో స్థానిక సిద్ధార్థ క్రియేటివ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు సుమారు 650 మంది విద్యార్థులకు డాక్టర్ వై జగన్మోహన్ రావుమెమోరియల్ చైల్డ్ ఐ కేర్ కొండపల్లి వారి సాంకేతిక సహకారం తో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వాహించారు.వారిలో ఇద్దరు విద్యార్థులకు తీవ్రమైన కంటి సమస్యలు గుర్తించడమైనది. వారికి ప్రత్యేకంగా చికిత్స అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.11 మందికి ఉచితంగా కళ్ళజోళ్ళు లయన్స్ క్లబ్ ద్వారా అంద జేసారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ పివి రావు,సెక్రెటరీ లయన్ చలమాల శంకర్ రావు, జీ ఎస్టీ కోఆర్డినేటర్ లయన్ అడ్వకేట్ కంచర్ల ముత్య ప్రసాద్ పాల్గొన్నారు.

## పెద్ద చీకోడ్‌లో ఘనంగా సీతారాముల ఊరేగింపు





దుబ్బాక ప్రతినిధి మార్చి 26(వార్త సంధ్య ) : సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం లో పెద్ద చీకోడ్ గ్రామంలో దేవాలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సీతారాముల ఊరేగింపు కార్యక్రమం ఎంతో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమిరె నరేష్ (దేవాలయ కమిటీ చైర్మన్) పాల్గొనగా, కమిటీ అధ్యక్షులు వెంకట చారి, ఉపాధ్యక్షులు అశోక్, కమిటీ సభ్యులు మల్లేశం, శివశంకర్, వైకుంఠం శ్రీనివాస్ గౌడ్, దేవరాజు, కుమారస్వామి, బాల్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. భజన మండలి సభ్యులు కోలాట ప్రదర్శనతో భక్తి వాతావరణాన్ని మరింత ఉత్సాహంగా మార్చారు. ఊరేగింపు సందర్భంగా గ్రామ ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని, భక్తులు భగవంతునికి ప్రత్యేక పూజలు సమర్పించారు.

## దుబ్బాకలో మాస్టర్ మైండ్ స్కూల్‌లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



దుబ్బాక ప్రతినిధి మార్చి 26(వార్త సంధ్య ) : దుబ్బాక పట్టణం లోని మాస్టర్ మైండ్ స్కూల్‌లో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాముని ఔన్నత్యం, ఆయన ఆదర్శ రాజ్యపాలన, గొప్పతనాన్ని వివరిస్తూ విద్యార్థులు ఆకట్టుకునే నృత్య ప్రదర్శనలు అందించారు. అదేవిధంగా శ్రీరాముడు, సీత, లక్ష్మణుడు, హనుమంతుడు వేషధారణలో చిన్నారులు హాజరై అందరిని ఆకట్టుకున్నారు. ఆనందోత్సాహాల మధ్య జరిగిన ఈ వేడుకలు ఎంతో సందడిగా సాగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎర్రోళ్ల హరిబాబు మాట్లాడుతూ, విద్యార్థుల్లో సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాయిబాబా విగ్రహ ప్రతిష్టకు 22 సంవత్సరాలు

**- అన్నదానం నిర్వహించిన బ్యాంక్ ఆఫ్ జిరాక్స్ ఓనర్ జనార్ధన్ రెడ్డి**



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బ్యూరో, వార్త సంధ్య:** తార్నాక చౌరస్తాలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అక్కడి గణపతి ఆలయంలో సాయిబాబా విగ్రహ ప్రతిష్టకు 22 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ ఆఫ్ జిరాక్స్ ఓనర్ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయంలో భక్తుల రద్దీ కనిపించింది. సాయిబాబాకు మాజీ కార్పొరేటర్ ఎం.ఆర్. శ్రీనివాసరావు భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ, సాయిబాబా విగ్రహ ప్రతిష్ట జరిగిన రోజున ప్రతి సంవత్సరం ప్రత్యేక పూజలు మరియు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నామని తెలిపారు. భక్తుల సహకారంతో కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని సేవా కార్యక్రమాల్లో భక్తిశ్రద్ధలతో భాగమయ్యారు.

## అసెంబ్లీని నడపలేక రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్రీడాపోటీల ఎత్తుగడ వేసింది: కేటీఆర్



ప్రభుత్వం సభను నడపలేక క్రీడా పోటీల ఎత్తుగడ వేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. అసెంబ్లీ లాబీల్లో ఆయన పిచ్చాపాటిగా మాట్లాడుతూ, సభలో కీలకమైన అంశాలపై చర్చను పక్కన పెట్టేందుకు ప్రభుత్వం ఆటల పోటీలకు తెరతీస్తోందని విమర్శించారు. ఇరిగేషన్ వంటి కీలక పద్దులపై చర్చలు కొనసాగుతుండగా ఆటల పోటీలు ఎందుకని ప్రశ్నించారు. ఇదే అంశాన్ని తాను అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లానని, కానీ ఆయన వద్ద సమాధానం లేదని అన్నారు. ప్రభుత్వం ప్రజాసమస్యలపై బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కీలకమైన అంశాలపై చర్చలు జరగాల్సిన సమయంలో ప్రజాప్రతినిధులు మైదానాలలో ఆటలు ఆడుతుంటే ప్రజలు ఏమనుకుంటారని ప్రశ్నించారు. ఈ నెల 28, 29 తేదీల్లో ప్రభుత్వం క్రీడాపోటీలను నిర్వహించాలని నిర్ణయించిందని, కీలక అంశాలపై చర్చ సమయంలో ఇది సరికాదని అభిప్రాయపడ్డారు. అసెంబ్లీ సమావేశాలను ఆటలపోటీల వంటి కార్యక్రమాల పేరుతో వృథా చేయడమేమిటని ఆవేదన వ్యక్తం చేశారు. పద్దులపై చర్చకు సమయం కేటాయించకుండా సభా సమయాన్ని క్రీడలకు కేటాయించడం అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక క్రీడాపోటీలు నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు.

## సీఎంపై వ్యాఖ్యలు: జోగి రమేశ్‌కు పోలీసుల నోటీసులు



వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేశ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో బాపట్ల జిల్లా భట్టిప్రోలు పోలీస్ స్టేషన్‌లో పోలీసులు కేసు నమోదు చేయడం తెలిసిందే. ఈ మేరకు ఆయనకు నోటీసులు జారీ చేసి, వారం రోజుల్లోగా విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. వివరాల్లోకి వెళితే, ఫిబ్రవరి 2వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి జోగి రమేశ్ చేసిన వ్యాఖ్యలపై ఈ కేసు నమోదైంది. ఈ ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన భట్టిప్రోలు పోలీసులు, తాజాగా విచారణ ప్రక్రియను వేగవంతం చేశారు. ఇందులో భాగంగానే ఆయనకు నోటీసులు పంపారు. కాగా, జోగి రమేశ్‌పై గత నెలలో కూడా మరో కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో అనుమతి లేకుండా ర్యాలీ నిర్వహించడం, జన సమూహాన్ని ప్రోత్సహించడం వంటి ఆరోపణలపై సెక్షన్ 30 యాక్ట్ కింద ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేశారు.

# మార్కాపురంలో ఘోర ప్రమాదం 13కు చేరిన మృతుల సంఖ్య



మార్కాపురం జిల్లాలో ప్రైవేట్ బస్సు దగ్ధం - 13 మంది సజీవదహనం - ప్రమాద సమయంలో బస్సులో 30 మంది ఉన్నారని సమాచారం - ప్రైవేటు బస్సు హరేకృష్ణ ట్రావెల్స్‌కు చెందినదిగా గుర్తించిన అధికారులు మార్కాపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రైవేట్ బస్సు-ఢీకొన్న ఈ ప్రమాదంలో 13 మంది సజీవదహనమవ్వగా, 15 మందికి గాయాలయ్యాయి. ప్రమాద జరిగిన సమయంలో బస్సులో 30 మంది ప్రయాణికులు ఉన్నారని సమాచారం. క్షతగాత్రులను మార్కాపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.పలకల క్వారీల వద్ద టిప్పర్ - ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రెండు వాహనాలు దగ్ధమయ్యాయి. ప్రైవేటు ట్రావెల్స్ బస్సు తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల నుంచి పామూరు వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది. ప్రైవేటు బస్సు హరేకృష్ణ ట్రావెల్స్‌కు చెందినదిగా అధికారులు గుర్తించారు. మృతుల్లో మహిళలు, చిన్నారులు ఉన్నారు. వీరు కనిగిరి, పామూరు వాసులుగా గుర్తించారు. 3 అగ్నిమాపక వాహనాలతో ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకుని వచ్చారు.మంటలు చెలరేగిన వెంటనే బస్సు నుంచి 10 మంది ప్రయాణికులు హుటాహుటిన దిగిపోయారు. ప్రమాదం అనంతరం ఘటనాస్థలిని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పరిశీలించారు. ప్రమాదానికి సంబంధించిన కారణాలను ఎమ్మెల్యే అధికారులతో కలిసి ఆరా తీశారు. అదే విధంగా క్షతగాత్రులను తక్షణమే వైద్యసేవలకు తరలించేందుకు సహాయక చర్యలను అధికారులు ముమ్మరం చేశారు.ప్రమాదానికి బస్సు కండిషన్ సరిగా లేకపోవడమే కారణమని ప్రయాణికులంటున్నారు. ఇదే విషయాన్ని బస్సు డ్రైవర్‌తో మాట్లాడినట్లు ప్రయాణికులు చెబుతున్నారు. అంతేకాకుండా యర్రగొండపాలెం వద్ద గంటసేపు బస్సును నిలిపివేసి సిబ్బంది మరమ్మతులు చేశారన్నారు. ఇదిలావుంటే ప్రమాద సమయంలో బస్సు స్టీరింగ్ స్ట్రక్ అయిందని డ్రైవర్ చెబుతున్నారు. దీనిపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.మార్కాపురంలో ఘోర ప్రమాదం - 13కు చేరిన మృతుల సంఖ్య 13 మృతదేహాల వెలికితీత: బుధవారం సాయంత్రం 5.30 గంటలకు తెలంగాణలోని జగిత్యాల నుంచి పామూరుకు బస్సు బయల్దేరింది. ఈ క్రమంలో చీమకుర్తి నుంచి కంకర్ లోడ్‌తో మార్కాపురం వైపు టిప్పర్ వస్తుండగా ఉదయం 6 గంటల సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రస్తుతం మృతదేహాలను బస్సు నుంచి ఒక్కొక్కటిగా పోలీసులు బయటకు తీస్తున్నారు. ఇప్పటివరకు 13 మృతదేహాలను బస్సు నుంచి బయటకు పోలీసులు తీశారు.సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి: మార్కాపురం జిల్లా, రాయవరం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టిప్పర్-ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో బస్సులోని పలువురు ప్రయాణికులు సజీవ దహనం కావడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదస్థలం నుంచి సీఎంతో ఎస్పీ ఫోనులో మాట్లాడారు. ప్రమాద వివరాలను చంద్రబాబుకు జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీ హర్షవర్ధన్‌రాజు సవివరంగా తెలిపారు. ఆపై గాయపడిన వారికి అందుతున్న వైద్య సాయంపై ముఖ్యమంత్రి సమాచారం తెలుసుకున్నారు. ప్రమాదంలో గాయపడిన మరో 20 మందిని తక్షణమే వివిధ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నామని జిల్లా పోలీసు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్న సమాచారంపై ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.డిప్యూటీ సీఎం పవన్ దిగ్భ్రాంతి: మార్కాపురం జిల్లా రాయవరం వద్ద చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో 13 మంది సజీవ దహనం అయ్యారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యానని డిప్యూటీ సీఎం పవన్ విచారం వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాల గురించి జిల్లా అధికార యంత్రాంగం నుంచి వివరాలు తీసుకున్నానని వెల్లడించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని అధికారులకు స్పష్టం చేశారు. ఆపై మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.విచారం వ్యక్తం చేసిన మంత్రి లోకేశ్: మార్కాపురం జిల్లాలో బస్సు ప్రమాదంపై మంత్రి లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ప్రయాణికులు సజీవ దహనం కావడం తీవ్రంగా కలచివేసిందని లోకేశ్ బాధపడ్డారు. మృతుల కుటుంబాలకు అన్నివిధాలా అండగా ఉంటామని మంత్రి భరోసా ఇచ్చారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ప్రమాదస్థలానికి బయల్దేరిన హోంమంత్రి: మార్కాపురం జిల్లాలో రోడ్డు ప్రమాదంపై హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సు పూర్తిగా అగ్నికి ఆహుతి కావడం అత్యంత విషాదకరమని ఆమె అన్నారు. పలువురు సజీవదహనం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన హోంమంత్రి, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం హోంమంత్రి అనిత మార్కాపురం జిల్లా ప్రమాదస్థలికి బయల్దేరారు.ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన పలువురు మంత్రులు: మార్కాపురం జిల్లాలో బస్సు ప్రమాదంపై మంత్రులు అచ్చెన్న, నిమ్మల రామానాయుడు, డీఎస్‌బీవీ స్వామి, ఆనం, టీజీ భరత్ మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, బీసీ జనార్దన్‌రెడ్డి, పల్లా శ్రీనివాసరావు, మంత్రి గొట్టిపాటి రవికుమార్‌లు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ప్రమాదంలో పలువురు సజీవదహనం కావడం చాలా బాధాకరమని మంత్రులు విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.కంట్రోల్ రూమ్ నంబర్లు: మార్కాపురం జిల్లాలో రోడ్డు ప్రమాదంపై పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు అధికారులు కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. కంట్రోల్ రూమ్ నెంబర్లు 6304285613, 9985733999, 7989537285,

# ఉగ్ర లింకుల కేసులో మరో ఇద్దరి అరెస్ట్

## ఏప్రిల్ 6 వరకు రిమాండ్



సైదా బేగం, అబ్దుల్ సలామ్‌లను సీఎంఎం కోర్టులో ప్రవేశపెట్టిన పోలీసులు - వచ్చే నెల 6 వరకు నిందితులకు రిమాండ్ విధించిన న్యాయస్థానం - ఉగ్ర లింకుల కేసును పరిశీలిస్తున్న జాతీయ దర్యాప్తు సంస్థ విజయవాడ ఉగ్ర లింకుల కేసులో మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్, బళ్లారికి చెందిన వీరిని విజయవాడ తీసుకొచ్చి కోర్టులో హాజరుపరిచారు. నిందితులకు ఏప్రిల్ 6 వరకు న్యాయస్థానం రిమాండ్ విధించింది. అటు జాతీయ దర్యాప్తు సంస్థ ఈ ఉగ్ర లింకుల కేసును పరిశీలిస్తోంది. విజయవాడ పోలీసులు నమోదు చేసిన కేసు ఆధారంగా మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు సమాచారం.ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్న మరో ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్ వెళ్లిన ప్రత్యేక బృందం చంచల్‌గూడలో సైదా బేగంను, బళ్లారి వెళ్లిన మరో బృందం అబ్దుల్ సలామ్ ఎలియాస్ అల్ హిందీ ఎలియాస్ పీస్ ఆఫ్ సోల్ ఎలియాస్ లాలాను అదుపులోకి తీసుకుని బుధవారం విజయవాడ తీసుకొచ్చారు.ఉగ్ర లింకుల కేసులో మరో ఇద్దరి అరెస్ట్ ఇళ్లల్లో పనులు చేస్తూ ఒకరు - లారీ నడుపుతూ మరొకరు: నిందితులను కోర్టులో హాజరుపరిచేందుకు తీసుకొచ్చిన సమయంలో ఐబీ అధికారులు సైదా బేగం, సలామ్‌లతో మాట్లాడి వివరాలు రాబట్టారు. "తీవ్రవాదం వైపు ఎలా ఆకర్షితులయ్యారు? ఎవరెవరితో సంబంధాలున్నాయి? ఉగ్రవాద భావజాలాన్ని ఎలా వ్యాపింపజేస్తున్నారు?" అని ప్రశ్నించి, వివరాలు రాబట్టారు. తనకు తీవ్రవాదులతో ఎటువంటి సంబంధాలు లేవని, నాలుగో తరగతి వరకు చదువుకున్నానని సైదా బేగం చెప్పింది.భర్త నాలుగేళ్ల కిందట చనిపోవడంతో ఏడేళ్ల కుమారుడితో కలిసి తల్లిదండ్రుల వద్ద ఉంటూ ఇళ్లల్లో పనులు చేసుకుంటున్నానని వివరించింది. తనను, తన కుమారుడిని చూసుకునేందుకు సామాజిక మాధ్యమాల్లో అన్వేషిస్తుండగా నలుగురు యువకులు ఆన్‌లైన్‌లో పరిచయమయ్యారని తెలిపింది. వారు ఫార్వార్డ్ చేసిన పోస్టులను తాను పోస్టు చేసేదాన్నని, తన ఐడీలను వారు ఉపయోగించుకునే వారని కేంద్ర నిఘా అధికారులకు చెప్పింది. బళ్లారికి చెందిన అబ్దుల్ సలామ్‌ను ఐబీ అధికారులు విచారించారు. సలామ్‌కు సొంత లారీ ఉన్నట్లు గుర్తించారు. దాన్ని నడుపుతూ ఉగ్రవాద గ్రూపుల్లో చేరి, వారి భావజాలానికి ఆకర్షితుడయ్యారని గుర్తించారు.విజయవాడలో మంగళవారం అరెస్టు చేసిన అల్ మాలిక్ ఇస్లామిక్ యూత్ యువకులను విచారించినప్పుడు హైదరాబాద్‌లోని చంచల్‌గూడకు చెందిన సైదా బేగం వారితో కలిసి సామాజిక మాధ్యమాల ద్వారా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నట్లు గుర్తించారు. చంచల్‌గూడ జైకా హోటల్ ముందున్న ప్రాంతంలో ఆమె ఉంటోందని ఆమెకు పాకిస్థాన్‌కు చెందిన వ్యక్తి ఆర్థికంగా సహకరిస్తున్నట్లు గుర్తించారు.నిందితులకు రిమాండ్ విధించిన న్యాయస్థానం: రెండు ఇళ్లల్లో వంట చేస్తూ వచ్చే ఆదాయంతో కుటుంబాన్ని పోషిస్తోందని ఆమె తండ్రి షేక్ మౌలా కిరాణాదుకాణం నడుపుతుండగా తల్లి సబేరా బేగం తీవ్ర అనారోగ్యంతో ఇబ్బంది పడుతోందని తేలింది. సైదాబేగం 75 పేరుతో ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియోలతో అదనపు ఆదాయం సమకూర్చుకుంటున్నట్లు సైదా బేగం తల్లిదండ్రులు తెలిపారు. 6 నెలలుగా రాత్రివేళ మేల్కొని సామాజిక మాధ్యమాల్లో గడుపుతున్నట్లు తల్లిదండ్రులు పోలీసులకు చెప్పినట్లు తెలుస్తోంది.ఐబీ అధికారుల విచారణ అనంతరం నిందితులను సీఎంఎం కోర్టులో న్యాయాధికారి రాధారాణి ఎదుట హాజరుపర్చారు. మీకు న్యాయవాదులు ఉన్నారా? అని న్యాయాధికారి ప్రశ్నించగా లేరని సమాధానమిచ్చారు. అబ్దుల్ సలామ్‌కు మరో రెండు పేర్లు ఉండడంతో, ఇవి నీ పేర్లేనా? అని అడిగారు. అనంతరం నిందితులకు వచ్చే నెల 6 వరకు రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులిచ్చారు. వీరిని రాజమహేంద్రవరం కారాగారానికి తరలించారు. ఈ ఉగ్ర లింకుల కేసును జాతీయ దర్యాప్తు సంస్థ పరిశీలిస్తోంది. విజయవాడ పోలీసులు నమోదు చేసిన కేసు ఆధారంగా మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు సమాచారం.

# ముగింపు దశకు పనులు నెలాఖరుకు అందుబాటులోకి రానున్న విజయవాడ వెస్ట్ బైపాస్

### విద్యుత్ లైన్ కారణంగా అంబాపురం వద్ద వంతెన ఒక్కటే పెండింగ్

### మిగిలిన పనులన్నీ నెలాఖరుకు పూర్తి



27 నుంచి కాజ వద్ద బైపాస్‌లో ఇరువైపులా రాకపోకలకు అనుమతి విజయవాడ నగర ట్రాఫిక్ కష్టాలు తీర్చేలా, కోల్‌కతా-చెన్నై హైవే-16లో వెళ్లే వాహనాలు నగరంలోకి రావాల్సిన అవసరం లేకుండా, విజయవాడ బైపాస్ నెలాఖరుకు పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుంది. జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులు ముగింపు పనులు చేస్తున్నారు. ఈ బైపాస్ 47 కిలో మీటర్లు ఉండగా, ఇందులో చిన్న అవుటపల్లి నుంచి గొల్లపూడి వరకు 30 కిలో మీటర్లు, గొల్లపూడి నుంచి కాజ వరకు 17 కిలో మీటర్లు చొప్పున 2 ప్యాకేజీలుగా పనులు చేశారు.చిన్నఅవుటపల్లి-గొల్లపూడి మధ్య కొంతకాలంగా వాహనాల రాకపోకలకు అనుమతిస్తున్నారు. చిన్నఅవుటపల్లి వద్ద బైపాస్‌ను హైవేలోకి అనుసంధానం చేసే పనులు పూర్తి కాకపోవడంతో పక్కన ఉన్న స్లిప్ రోడ్‌లో నుంచి వాహనాలను పంపిస్తున్నారు. ఈ పనులు పూర్తి అయితే నేరుగా బైపాస్‌లోకి వెళ్లొచ్చు.బీబీ గూడెం వద్ద వంతెన రిటైనింగ్ వాల్ గతేడాది వర్షాలకు దెబ్బతినడంతో, అక్కడ పునర్నిర్మాణ పనులు చేస్తున్నారు. దాంతో అక్కడా స్లిప్‌రోడ్‌లో నుంచి వాహనాలు వెళ్తున్నాయి. ఈ పనులు నెలాఖరుకు పూర్తి కానున్నాయి.వంతెనకు విద్యుత్ లైన్ వివాదం: అంబాపురం వద్ద ల్యాంకో పవర్‌కు చెందిన హెచ్‌టీ విద్యుత్ లైన్ కారణంగా వంతెన పూర్తి కాలేదు. అక్కడ వంతెన నిర్మించి, వాహనాలను అనుమతిస్తే, భారీ వాహనాలకు విద్యుత్ లైన్లు తగిలే ప్రమాదం ఉంది. దీంతో వంతెన నిర్మాణం ఆపేశారు. హెచ్‌టీ లైన్‌కు సంబంధించి బైపాస్‌కు ఇరువైపులా 2 ఎత్తైన టవర్లు నిర్మించి, వాటిలోకి విద్యుత్ లైన్లు మార్చాలి. ఇలా మార్చినప్పుడు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, పవర్ షట్‌డౌన్ చేయాలని, దీనికి ముందే పరిహారం చెల్లించాలని ల్యాంకో పవర్ కోరుతోంది.విద్యుత్ లైన్లు మార్చాక, నష్టాన్ని లెక్కించి అప్పుడు పరిహారం చెల్లిస్తామని ఎన్‌హెచ్‌ఏఐ చెబుతోంది. దీంతో వివాదం తేలక ముందే అంబాపురం వద్ద 90 మీటర్ల మేర వంతెన ఆగిపోయింది. దీనివల్ల ఆ కూడలిలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోంది.గొల్లపూడి వద్ద విజయవాడ నుంచి హైదరాబాద్ హైవే పై నుంచి బైపాస్ వెళ్తుంది. అక్కడ విజయవాడ-హైదరాబాద్ హైవేలో సర్కిల్ నిర్మిస్తున్నారు. బైపాస్‌లో వచ్చే వాహనాలు ఎటువైపు అయినా వెళ్లేందుకు ఈ సర్కిల్ ఉపయోగపడుతుంది.వచ్చే నెల 1 నుంచి టోల్ వసూలు: మొత్తంగా చూసుకుంటే, చిన్నఅవుటపల్లి నుంచి కాజ వరకు విజయవాడ బైపాస్ 47 కిలో మీటర్లలో కేవలం 90 మీటర్లు (అంబాపురం వంతెన వద్ద ) మినహా మిగిలిన బైపాస్ అంతా నెలాఖరుకు పూర్తిగా అందుబాటులోకి వచ్చినట్లు అవుతుంది. కోల్‌కతా-చెన్నై హైవేలో వెళ్లే వాహనాలన్నింటినీ ఈ బైపాస్‌లోకి మళ్లిస్తారు.బైపాస్‌లో వెదురుపావులూరు, వెంకటపాలెం వద్ద కలిపి 2 టోల్‌ప్లాజాలు ఉన్నాయి.టోల్ కాంట్రాక్టర్లను ఈ వారంలో ఖరారు చేయనున్నారు. అనంతరం ఏప్రిల్ 1 నుంచి వీటిలో టోల్ వసూలు మొదలు కానుంది.27 నుంచి కాజ వద్ద పూర్తిస్థాయిలో రాకపోకలు: విజయవాడ బైపాస్‌లో అటు కాజ వైపు నుంచి గొల్లపూడి వైపు వెళ్లే వాహనాలను సంక్రాంతి నుంచి అనుమతిస్తున్నారు. గొల్లపూడి వైపు నుంచి వెళ్లే వాహనాల్లో కార్లు, ద్విచక్ర వాహనాలనే హాయ్‌ల్యాండ్ రోడ్డు వరకు అనుమతిస్తున్నారు.ఇప్పుడు కాజ వద్ద కోల్‌కతా-చెన్నై హైవేలో బైపాస్ అనుసంధాన పనులు పూర్తి అయ్యాయి. దీంతో ఈనెల 27న శ్రీరామనవమి సందర్భంగా గొల్లపూడి వైపు నుంచి లారీలు, బస్సుల్లాంటి భారీ వాహనాలను కూడా కాజ వైపు అనుమతిస్తారు. అవన్నీ నేరుగా కోల్‌కతా-చెన్నై హైవేలోకి చేరుకొని గుంటూరు, ఒంగోలు, చెన్నై వైపు వెళ్లిపోవచ్చు.


# కవిత కొత్త పార్టీ శ్రీరామనవమి నాడు అధికారిక ప్రకటన!



తెలంగాణ రాజకీయాల్లో మరో కొత్త రాజకీయ శక్తి ఆవిర్భవించడానికి రంగం సిద్ధమైంది. బీఆర్ఎస్ పార్టీకి దూరమైన తర్వాత కొంతకాలంగా ప్రజా సమస్యలపై గళం విప్పుతున్న కల్వకుంట్ల కవిత, తన కొత్త పార్టీని ప్రకటించేందుకు ముహూర్తం ఖరారు చేసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. పవిత్రమైన శ్రీరామనవమి పర్వదినం రోజున, అంటే ఈ నెల 27వ తేదీన తన రాజకీయ పార్టీని అధికారికంగా ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. ఆ రోజు ఉదయం 8 గంటలకు ఈ ప్రకటన వెలువడుతుందని ఆమె సన్నిహిత వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది.'తెలంగాణ ప్రజా జాగృతి' పేరుతో పార్టీని ఏర్పాటు చేస్తున్నట్లు కవిత ఇప్పటికే స్పష్టతనిచ్చారు. ఈ పేరుతో పార్టీ నమోదు కోసం కేంద్ర ఎన్నికల సంఘానికి దరఖాస్తు చేసుకున్న ఆమె, ప్రక్రియను వేగవంతం చేయాలని ఢిల్లీ హైకోర్టును కూడా ఆశ్రయించారు. ప్రస్తుతం పార్టీ నమోదు ప్రక్రియ చివరి దశకు చేరుకోవడంతో ఇక అధికారికంగా పార్టీని ప్రకటించాలని కవిత నిర్ణయించుకున్నట్లు సమాచారం. తన మెట్టినిల్లు అయిన సిద్దిపేట నుంచే కవిత తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించే అవకాశాలున్నాయి. పార్టీ జెండా, గుర్తు, సిద్ధాంతాలు, విధివిధానాలను సిద్దిపేట నుంచే ప్రకటించవచ్చని భావిస్తున్నారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తాను సిద్దిపేట నియోజకవర్గం నుంచే పోటీ చేస్తానని గతంలో ఓ ఇంటర్వ్యూలో కవిత తన మనసులోని మాటను వెల్లడించారు. ఈ నేపథ్యంలో పార్టీ ప్రకటన రోజునే, తాను పోటీ చేయబోయే నియోజకవర్గాన్ని కూడా అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. గాంధీజీ సర్వోదయ సిద్ధాంతం స్ఫూర్తితో 'సామాజిక తెలంగాణ' సాధించడమే తమ పార్టీ ప్రధాన లక్ష్యమని కవిత పలుమార్లు స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఉద్యమకారులకు, యువతకు తన పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని ఆమె హామీ ఇస్తున్నారు. ఈ కొత్త పార్టీ ఆవిర్భావంతో తెలంగాణ రాజకీయాల్లో సమీకరణాలు మారే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# హైదరాబాద్‌లో వడగళ్ల వాన

### రంగారెడ్డి జిల్లాకు రెడ్ అలర్ట్



హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం కురుస్తోంది. వనస్థలిపురం, హయత్ నగర్, గాయత్రీనగర్, అబ్దుల్లాపూర్‌మెట్ తదితర ప్రాంతాల్లో వడగళ్ల వాన కురిసింది. ఒక్కసారిగా వాతావరణం మారిపోవడంతో ప్రజలు ఎండ వేడిమి నుంచి కాస్త ఉపశమనం పొందారు. ఘట్‌కేసర్, అన్నోజిగూడ, నారపల్లిలో భారీ వర్షం కురుస్తోంది.రంగారెడ్డి జిల్లాలో భారీ నుంచి అతిభారీ వర్షం కురిసే అవకాశం ఉందంటూ వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. నారాయణపేట, వికారాబాద్, హైదరాబాద్, మేడ్చల్, మంచిర్యాల జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. హైదరాబాద్‌లో పలుచోట్ల ఈరోజు మధ్యాహ్నం వర్షం కురిసింది. ఆ తర్వాత కాస్త తెరిపిచ్చినప్పటికీ, సాయంత్రం మళ్లీ భారీ వర్షం ప్రారంభమైంది.

# హైదరాబాద్‌లో ఘోరం ప్రియుడి కోసం కన్నతల్లి హత్య

### ఇంట్లోనే పూడ్చిపెట్టి 10 నెలలుగా నాటకం!



హైదరాబాద్ నగరంలో పది నెలల క్రితం జరిగిన ఓ మహిళ హత్య కేసు మిస్టరీ వీడింది. ప్రేమకు అడ్డుచెబుతోందన్న కారణంతో కన్నతల్లినే ఓ కూతురు తన ప్రియుడితో కలిసి హత్య చేసి, మృతదేహాన్ని ఇంట్లోనే పూడ్చిపెట్టిన దారుణ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సికింద్రాబాద్ జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కౌకూర్ భరత్‌నగర్‌లో ఈ దారుణం చోటుచేసుకుంది. ఓ బైక్ ఆధారంగా పోలీసులు ఈ కేసును ఛేదించారు.వివరాల్లోకి వెళితే... భరత్‌నగర్‌కు చెందిన అంజు అనే మహిళ పది నెలల క్రితం అదృశ్యమైంది. దీంతో ఆమె పెద్ద కుమార్తె బొల్లారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. పది నెలలుగా దర్యాప్తు చేస్తున్నా కేసు కొలిక్కి రాకపోవడంతో పోలీసులు దీన్ని సవాలుగా తీసుకున్నారు. ఈ క్రమంలో అంజు చిన్న కుమార్తె ఇషిక, ఆమె ప్రియుడు మౌంటీరాజ్‌పై అనుమానంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. వారు వాడిన బైక్ ఈ కేసులో కీలక ఆధారంగా మారినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల విచారణలో ఇషిక అసలు నిజాన్ని అంగీకరించింది.ఇషిక, మౌంటీరాజ్ కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారని, సహజీవనం చేయాలని నిర్ణయించుకున్నారని తెలిసింది. అయితే, వీరి ప్రేమ వ్యవహారాన్ని తల్లి అంజు తీవ్రంగా వ్యతిరేకించింది. ప్రియుడిని వదిలేయాలని కూతురిని మందలించింది. దీంతో తమ ప్రేమకు అడ్డుగా ఉందని భావించి, తల్లిని హతమార్చాలని ఇషిక, మౌంటీరాజ్ నిర్ణయించుకున్నారు. పథకం ప్రకారం అంజును దారుణంగా హత్య చేసి, ఎవరికీ అనుమానం రాకుండా మృతదేహాన్ని అదే ఇంట్లో గొయ్యి తీసి పూడ్చిపెట్టారు.ఆ తర్వాత ఏమీ తెలియనట్లు నటిస్తూ, తన అక్కతో కలిసి తల్లి కనిపించడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేయించారు. ఈ దారుణ ఘటన బయటపడటంతో పోలీసులు ఇషిక, మౌంటీరాజ్‌లను అరెస్ట్ చేశారు. వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు మెజిస్ట్రేట్ సమక్షంలో మృతదేహాన్ని వెలికితీసే పనులు చేపట్టారు. కేవలం నాలుగు రోజుల పరిచయమైన ప్రియుడి కోసం కన్నతల్లిని కూతురే కిరాతకంగా చంపడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

## శారీరక, మానసిక ఆరోగ్యం కోసం రోజూ 30 నిముషాలు ఓం పఠించి చూడండి..



హిందూ ధర్మంలో ఓం శబ్దానికి ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉంది. "ఓం" అనేది ఆది శబ్దంగా పరిగణించబడుతుంది. ధ్యానం లేదా యోగా సెషన్లలో ఓం ను పఠించడం వల్ల శారీరక, ఆధ్యాత్మిక శక్తిని పెంచుతుంది. అంతేకాదు ఏకాగ్రతను పెంపొందించడంతో పాటు దైవంతో సంబంధాన్ని సులభతరం చేయడంలో సహాయపడుతుంది. అయితే రోజూ 30 సార్లు ఓం అని పఠిస్తే కలిగే అద్భుతమైన లాభాలు అనేకం. ఓం శబ్దానికి హిందూ ధర్మంలో విశిష్ట స్థానం ఉంది. ఓం చిహ్నం త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణువు, శివుడితో ముడిపడి ఉంటుంది. "ఓం" ప్రతి భాగం త్రిమూర్తులోని విభిన్న కోణానికి అనుగుణంగా ఉంటుంది.

**విధ్వంసకారుడు, పరివర్తనకర్త అయిన శివుడిని సూచిస్తుంది.**

అటువంటి ఓంకార శబ్దంతో అధ్యత్మికంగానే కాదు శారీరకంగా కూడా అనేక ప్రయోజనాలు ఇస్తుందని ఓ బాలిక నిరూపించింది. ఓం శారీరక మానసిక అలసట దూరమవుతుందని పద్నాలుగేళ్ల బాలిక పశ్చిమ్ బెంగాల్ ప్రభుత్వం నిర్వహించిన సైన్ ప్రదర్శనలో ప్రయోగాత్మకంగా నిరూపించింది. ఆ బాలిక నిరూపించిన విధానం శాస్త్రవేత్తలను కూడా ఆకట్టుకుంది. కోల్‌కతాలోని అడమ్స్ వరల్డ్ స్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్న అన్వేష రాయ్ అనే బాలిక ఓం శబ్దం వినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయని ప్రయోగాత్మకంగా నిరూపించింది. ఇందు కోసం ఆ బాలిక 17 మంది యువతీ, యువకులను ఎంచుకుని వారికి ప్రశాంత వాతావరణంలో ఓంకారాన్ని 30 నిమిషాల పాటు వినిపించింది. తర్వాత వారి శరీరంలోని ఆక్సిజన్, కార్బన్ డయాక్సైడ్ శాతాన్ని లెక్కించింది. ఓం శబ్దంతో విన్న తర్వాత ఆ యువతీ యువకుల శరీరంలో ఆక్సిజన్ పరిమాణం పెరిగి, కార్బన్ డయాక్సడ్ శాతం తగ్గడం గమనించింది. అంతేకాదు రక్తంలో ఆక్సిజన్ శాతం పెరిగి, కార్బన్‌డైయాక్సైడ్, లాక్టిక్ యాసిడ్ నిల్వలు తగ్గి.. అలసట దూరం అవుతుందని నిరూపించింది. అసలు ఓం శబ్ధంకి ఉన్న శక్తిని గురించి ఆలోచన తెలుసుకోవాలనే ఆసక్తిని అన్వేష ఉత్తరాఖండ్‌లో చార్ ధామ్ యాత్ర సమయంలో వచ్చినట్లు తెలుస్తోంది. అన్వేష బగేశ్వర్ నుంచి 68 కి.మీ. దూరంలో ఉన్న కేదారీనాథ్‌కు కొంతమంది పూజారులు రోజూ కాలినడకన రోజూ నీటిని తీసుకెళ్తున్నారు. ఈ సమయంలో పుజరుల్లో ఎటువంటి ఆయాసం, అలసట కనిపించడం లేదని గుర్తించింది. ఎలా ఇలా అంటూ ఆశ్చర్యంగా ఆ పూజారులను అబ్జర్వ్ చేసింది. అప్పుడు పూజారులు నీటిని తీసుకుని వెళ్తూ.. ఓం కారాన్ని జపిస్తూ వెళ్తున్న విషయాన్నీ గుర్తించింది. ఓం శబ్దమే వారికి శారీరక మానసిక శక్తిని ఇస్తుందని భావించి ఓంకారంపై ప్రయోగాన్ని చేయాలని భావించింది. ఓం శబ్దం ద్వారా శరీరంలో 430 హెర్ట్జల పౌనః పున్యాలను వెలువడుతున్నట్లు గుర్తించింది. ఈ విషయాన్నీ నిర్ధారించుకోవడానికి వివిధ ల్యాబొరేటరీల్లో ఐదు ప్రయోగాలను నిర్వహించింది.

**30 నిమిషాలు ఓం జపిస్తే ఏమవుతుంది?**

"ఓం" అని 30 నిమిషాలు ఎక్కువసేపు జపించడం వల్ల మనస్సు, శరీరం, ఆత్మపై తీవ్ర ప్రభావాలు ఉంటాయి. ఈ శబ్దం లయబద్ధంగా పునరావృతం చేయడం ధ్యాన స్థితిని ప్రేరేపిస్తుంది. విశ్రాంతిని ప్రోత్సహిస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. "ఓం" కంపనాలు స్వర తంతువుల ద్వారా, శరీరంలో ప్రతిధ్వనిస్తాయి కనుక ఓం కార నాదం నాడీ వ్యవస్థను సానుకూలంగా ప్రభావితం చేస్తుందని, మనస్సును ప్రశాంతపరుస్తుందని, మానసిక స్పష్టతను పెంచుతుందని నమ్మకం. ధ్యానం మనిషిని ట్రాన్స్‌లోకి వెళ్ళేలా చేస్తుంది. దీంతో అంతర్గత శాంతి, ఆధ్యాత్మిక సంబంధాన్ని సులభతరం చేస్తుంది ఓంకారం నుంచి వెలువడే ప్రత్యేక పౌనఃపున్యం కలిగి శబ్దాలు శరీరంలోని న్యూరోట్రాన్స్‌మిటర్స్‌తోపాటు హార్మోన్ల (సెరోటినిన్, డోపమైన్) స్థాయిని పెంచుతాయి. ఈ ప్రక్రియకు రక్తంలో ఆక్సిజన్ స్థాయిలు పెరగడమే కారణమని అన్వేష రాయ్ తెలియజేసింది.

**మరిన్ని ఆధ్యాత్మిక వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి..**

నోట్ : ఈ వార్తలలో ఇవ్వబడిన సమాచారం మత విశ్వాసాలపై ఆధారపడి ఉంది. పాఠకుల ఆసక్తి మేరకు.. పలువురు పండితుల సూచనలు, వారి తెలిపిన అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే.. వీటిలో ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవని పాఠకులు గమనించాలి. టీవీ9 తెలుగు దీనిని ధృవీకరించలేదు

## ఫ్రిడ్జ్ లో వీటిని ఎలా పెడుతున్నారు ఏ ఏ రాక్ లలో ఏవి పెడుతున్నారు



ఫ్రిడ్జ్ లో అన్నీ పదార్థాలు ఉంచటం ఆరోగ్యానికి మంచిది కాదన్న విషయం మనలో చాలా మందికి తెలియదు. కొన్ని వస్తువులు తక్కువ ఉష్ణోగ్రతలలో నిల్వ చేయకపోతే త్వరగా పాడవుతాయి, ఇంకొన్ని మాత్రం చల్లదనంతో నష్టం వాటిల్లుతుంది. అందుకే సరైన రీతిలో నిల్వ చేసే పద్ధతులు తెలుసుకోవడం అవసరం. బంగాళదుంపలు, ఉల్లిపాయలు వంటి వాటిని చల్లని ప్రదేశంలో ఉంచడం వల్ల తేమ చేరి మొలకలు రావడం జరుగుతుంది. ఇవి గదిలో, గాలి చల్లగా ఉండే చోట ఉంచడం మంచిది. అలాగే క్యారెట్, ముల్లంగి, కాలీఫ్లవర్ వంటి కూరగాయలు మాత్రం తక్కువ ఉష్ణోగ్రతల్లో నిల్వ చేస్తే ఎక్కువ కాలం తాజాగానే ఉంటాయి. ఆకుకూరలు నేరుగా ఫ్రిడ్జ్ లో ఉంచడం వల్ల తేమ చేరి పాడైపోతాయి. వాటిని మొదటగా శుభ్రంగా కడిగి నీరు పూర్తిగా తొలగించిన తర్వాతే ఫ్రిడ్జ్ లో పెట్టాలి. అలాగే కూరగాయలను ప్లాస్టిక్ కవర్ లేదా గట్టి సంచుల్లో ఉంచడం వల్ల గాలి వెళ్లదీయక పాడైపోతాయి. కాబట్టి కాగితపు సంచులు లేకపోతే పలుచటి కాటన్ బట్టలో చుట్టి పెడితే తాజాగా ఉంటాయి. తేమ ఉండే పదార్థాలు ఫ్రిడ్జ్‌లో ఉంచినప్పుడు త్వరగా పాడయ్యే ప్రమాదం ఉంటుంది. కాలీఫ్లవర్, నారింజ, జామలు, క్యారెట్ వంటి పదార్థాలను వాడే ముందు కడగడం మంచిది కానీ నిల్వ చేసే సమయంలో తడిగా ఉంచకూడదు. శుభ్రంగా తుడిచిన తర్వాత ఫ్రిడ్జ్ లో ఉంచితే ఎక్కువ రోజులు నిలుస్తాయి. ఫ్రిడ్జ్ లో ప్రతి రాక్ ను అవసరానికి అనుగుణంగా వాడాలి. ఎగువ భాగంలో ఉడకబెట్టిన పదార్థాలు, మధ్య భాగంలో పాలు, పెరుగు వంటి పదార్థాలు ఉంచితే మంచిది. తలుపులో సాస్ బాటిళ్లు, తాగునీరు వంటి వస్తువులకు స్థానం ఇవ్వాలి. ఏదైనా తినే పదార్థాన్ని ఫ్రిడ్జ్ లో పెట్టేటప్పుడు మూత పెట్టకుండా పెడితే దాని వాసన మారిపోతుంది. అంతేకాదు ఆ వాసన వేరే ఆహార పదార్థాలకు కూడా అంటుకొని అవి కూడా పాడైపోయే ఛాన్స్ ఉంది. అందుకే ఫ్రిడ్జ్ లో ఏది పెట్టినా మూత పెట్టి ఉంచాలి. ఆహారాన్ని క్లాత్, పేపర్ లో చుట్టి నిల్వ చేయడం మంచిదే.. కానీ గట్టిగా చుట్టడం వల్ల గాలి వెళ్లదు. దాంతో వేడి నిలిచిపోతుంది. ఇలా ఉంచిన పదార్థం త్వరగా పాడయ్యే అవకాశం ఉంటుంది. ఈ సూచనలను పాటిస్తే ఫ్రిడ్జ్ వినియోగం వల్ల కలిగే నష్టం నివారించవచ్చు. పదార్థాలు తాజాగా ఉండేలా చూసుకోవచ్చు.

## పీనట్ బటర్ లేదా బాదం బటర్ వీటిలో ఏది ఆరోగ్యానికి ఎక్కువ మేలు చేస్తుంది



ఫిట్‌నెస్ కోసం తినే ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. ఇందులో వేరుశెనగ వెన్న , బాదం వెన్నకు చాలా ప్రాముఖ్యత ఇస్తారు. రెండిటిలో పోషకాలు సమృద్ధిగా, కేలరీలు తక్కువగా ఉంటాయి. అయితే ఈ రెండిటిలో ఏది ఆరోగ్యానికి ప్రయోజనం అనేది తెలుసుకుని ఎంచుకోవడం సరైనది. వేరుశెనగ వెన్న ఎక్కువ ప్రయోజనకరమా లేదా బాదం వెన్న అనేది ఈ రోజు తెలుసుకుందాం. పస్తుతం అనారోగ్యకరమైన జీవనశైలి కారణంగా చాలా మంది ఊబకాయం సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. అటువంటి పరిస్థితిలో ప్రజలు ఫిట్‌నెస్ కోసం వ్యాయామంతో పాటు తినే ఆహారంపై పూర్తి శ్రద్ధ వహిస్తారు. తినే ఆహారంలో ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు వంటి ముఖ్యమైన పోషకాలు ఉండేలా చూసుకుంటారు. ఈ సందర్భంలో వేరుశెనగ వెన్న , బాదం వెన్న చాలా ఇష్టపడతాయి. ఈ రెండు వెన్నలు వ్యాయామం చేసే వ్యక్తుల ఆహారంలో ముఖ్యమైన భాగం. పీనట్ బటర్ లేదా బాదం బటర్ లో ఏది ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది. ఏది ఎంచుకోవడం మంచిది అనే ప్రశ్న తలెత్తుతుంది. రెండు వెన్నలలో పోషకాలు పుష్కలంగా ఉన్నప్పటికీ రెండింటి పోషకాలు భిన్నంగా ఉంటాయి. వేరుశెనగ వెన్నలో ఎక్కువ మొత్తంలో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉన్నాయి. అయితే బాదం వెన్నలో ఎక్కువ విటమిన్ %ఇ% ఉంటుంది. కనుక మీరు పీనట్ బటర్ లేదా బాదం బటర్ లో ఏది ఎంచుకోవాలా అని గందరగోళంగా ఉంటే. ఈ రోజు వేరుశెనగ , బాదం వెన్నలలో ఏది ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందో తెలుసుకుందాం..

**పీనట్ బటర్, బాదం బటర్ న్యూట్రిషన్**

వేరుశెనగ వెన్న, బాదం వెన్న రెండిటిలోనూ పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. వేరుశెనగ వెన్నలో ప్రోటీన్‌తో పాటు ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, విటమిన్ మెగ్నీషియం, ఫోలేట్, భాస్వరం ఉంటాయి. బాదం వెన్నలో విటమిన్ ఎక్కువగా ఉంటుంది. ఇది మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు (మంచి కొవ్వులు), ఫైబర్, కాల్షియం, ఐరన్, పొటాషియం కూడా సమృద్ధిగా ఉంటుంది.

**ఇంట్లో ఫ్రిడ్జ్ ని ఈ దిశలో పెట్టారా.. కష్టాలకు వెల్కం చెప్పినట్లే**

**దేనిలో ఎక్కువ ప్రోటీన్ ఉంటుందంటే**

ఫిట్‌నెస్ ప్రియులకు ప్రోటీన్ చాలా ముఖ్యమైన పోషకాహారం. అలాంటి సందర్భంలో పీనట్ బటర్ లేదా బాదం బటర్ ను ఎంచుకుంటారు. అయితే ఈ రెండింటిలోని ప్రోటీన్ కంటెంట్ తెలుసుకోవాలనుకుంటే.. ఒక చెంచా వేరుశెనగ వెన్నలో 4 గ్రాముల ప్రోటీన్ లభిస్తుంది. అయితే 1 చెంచా బాదం వెన్నలో 3 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. అలాంటి సందర్భంలో కండరాలను నిర్మించేవారికి వేరుశెనగ వెన్న ప్రోటీన్ మంచి మూలం.

**పీనట్ బటర్, బాదం బటర్ లో ఆరోగ్య ప్రయోజనాలు**

వేరుశెనగ వెన్న ప్రోటీన్ మంచి మూలం. అటువంటి పరిస్థితిలో ఇది శాఖాహారులకు ముఖ్యంగా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి (మోనోశాచురేటెడ్ కొవ్వు) మంచిది. ఇది చౌకైన , సులభంగా లభించే వెన్న కూడా. మరోవైపు బాదం వెన్న విటమిన్ %ఇ% మంచి మూలం. ఇది చర్మానికి, యాంటీఆక్సిడెంట్ ప్రయోజనాలకు మంచిది. ఇందులో ఫైబర్ , మెగ్నీషియం కూడా ఉంటాయి. ఇది జీర్ణక్రియ , రక్తంలో చక్కెర నియంత్రణలో సహాయపడుతుంది.

**రెండిటిలో ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందంటే**

మీరు చౌకైన, ప్రోటీన్ అధికంగా ఉండే వెన్నని తీసుకోవాలనుకుంటే వేరుశెనగ వెన్న మంచి ఎంపిక. ఇది శక్తినిచ్చే , గుండెకు ఆరోగ్యకరమైన మోనోశాచురేటెడ్ కొవ్వులతో నిండి ఉంటుంది. మరోవైపు ఫైబర్, విటమిన్ మెగ్నీషియం వంటి పోషకాలకు ప్రాధాన్యత ఇచ్చినా లేదా వేరుశెనగ తింటే అలెర్జీ ఉన్నవారు బాదం వెన్నని ఎంచుకోవడం మంచిది. ఇది చర్మం, జీర్ణక్రియ, రక్తంలో చక్కెర నియంత్రణకు మరింత ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. మొత్తంమీద బడ్జెట్ పరిమితంగా ఉండి.. ప్రోటీన్ కావాలి అనుకుంటే వేరుశెనగ వెన్నను ఎంచుకోండి. అయితే శరీరానికి అధిక మొత్తంలో పోషకాలు కావాలనుకుంటే బాదం వెన్న మరింత ప్రయోజనకరంగా ఉంటుంది.

**మరిన్ని లైఫ్ స్టైల్ న్యూస్ కోసం క్లిక్ చేయండి..**

ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

## వేసవి వేడికి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారా..? ఈ జ్యూస్ తాగితే అంతా సెట్ అయిపోతుంది..!



వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతలతో శరీరం నీరసం చెందే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమయంలో శరీరాన్ని చల్లగా ఉంచే ప్రకృతిసిద్ధమైన డ్రింక్ లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వాటిలో బత్తాయి జ్యూస్ అత్యుత్తమమైనదిగా చెప్పవచ్చు. ఈ పండులో విటమిన్ సి, విటమిన్ ఎ, ఫోలేట్, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్, ఐరన్, ఫైబర్ తోపాటు శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు లభిస్తాయి. ఇవన్నీ శరీరానికి అవసరమైన మూలకాలు. ప్రతి రోజు బత్తాయి రసం తాగడం వల్ల ఈ పోషకాలు నిత్యం అందుతాయి వేడి వల్ల శరీరం బలహీనంగా మారినప్పుడు గ్లాసంత బత్తాయి రసం తాగితే తక్షణం శక్తిని తిరిగి పొందే అవకాశం ఉంది. ఇది శరీరాన్ని ఉల్లాసంగా ఉంచుతుంది. వేడి వల్ల ఏర్పడే నీరసం, తలనొప్పి వంటి లక్షణాల నుంచి ఉపశమనం ఇస్తుంది. ఈ జ్యూస్ తాగడం వల్ల లోపలుండే వేడి తగ్గిపోతుంది. వేసవిలో అధికంగా కనిపించే హీట్ స్ట్రోక్ నుంచి రక్షణ లభిస్తుంది. శరీర ఉష్ణోగ్రతను స్థిరంగా ఉంచే సహజ మార్గాల్లో ఇది ఒకటి. విటమిన్ సి శరీరంలో రోగాలకు ప్రతిఘటించే శక్తిని పెంపొందిస్తుంది. ఈ పండు ద్వారా తీసుకునే జ్యూస్ ఈ శక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ప్రతిరోజూ కొద్దిపాటి బత్తాయి రసం తాగటం వల్ల మానసిక శక్తి కూడా ఉత్సాహంగా ఉంటుంది. ఈ డ్రింక్ తాగడం వల్ల చర్మంపై సహజమైన కాంతి కనిపిస్తుంది. వేసవిలో చర్మం పొడిబారే అవకాశం ఎక్కువగా ఉంటే.. బత్తాయి జ్యూస్ తాగడం ద్వారా చర్మం మృదువుగా, ఆరోగ్యంగా మారుతుంది. బత్తాయి రసం జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మలబద్ధకం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గించే గుణాలు ఇందులో ఉన్నాయి. వేసవిలో తక్కువ ఆహారం తీసుకునే సమయంలో జీర్ణక్రియ సహజంగా జరిగేందుకు ఇది ఎంతో మేలు చేస్తుంది వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచడం, శక్తిని నిలుపుకోవడం, చర్మ ఆరోగ్యం పరిరక్షించుకోవడం కోసం బత్తాయి జ్యూస్ నిత్యం తీసుకోవడం చాలా ఉపయోగకరం. సహజంగా లభించే ఈ రసం తాగడం వల్ల ఆరోగ్యం ఎంతో మెరుగుపడుతుంది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

## రోజుని ఆరోగ్యకరమైన ఈ ఐదు టిఫిన్స్ తో మొదలు పెట్టండి.. పుష్కలమైన శక్తి మీ సొంత











ఆరోగ్యంగా ఉండాలంటే అల్పాహారం స్కిప్ చేయవద్దు అని నిపుణులు చెబుతారు. మన దేశంలో అల్పాహారం విషయంలో కూడా భిన్న రుచులున్నాయి. కొంతమంది ఉదయం టీతో పాటు బ్రెడ్, రస్క్, నమ్కీన్ మొదలైన వాటిని తినడానికి ఇష్టపడతారు. మరికొందరు అల్పాహారంలో బంగాళాదుంప పరాఠా, పూరీ మొదలైన వాటిని కూడా తీసుకుంటారు. అయితే మరికొందరు ఇడ్లీ, ఉప్మా వంటి వాటిని తింటారు. ఈ రోజు రోజుని మొదలు పెట్టే ఆరోగ్యకరమైన అల్పాహారాల గురించి తెలుసుకుందాం, ఇవి ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. పుష్కలంగా శక్తిని ఇస్తాయి. భారతదేశంలో చాలా మంది ఉదయం టీతో రోజుని ప్రారంభిస్తారు. అల్పాహారం పేరుతో టీతో పాటు కుకీలు, బిస్కెట్లు, నమ్కీన్ మొదలైన వాటిని తీసుకుంటారు. ఇవి శరీరానికి దాదాపు ఎటువంటి పోషకాలను అందించవు. పైగా ఆరోగ్యానికి హానికరం. ఉప్పు కలిపిన స్నాక్స్, టీతో బిస్కెట్లు వంటివి తినడం అసిడిటీకి కారణమవుతాయి. ఆరోగ్యకరమైన అల్పాహారం తీసుకోవడం కూడా ముఖ్యం. ఎందుకంటే రాత్రంతా ఏమీ తినకపోవడంతో కడుపు ఖాళీగా ఉంటుంది. కనుక ఉదయం తీసుకునే అల్పాహారం మధ్యాహ్నం భోజనం చేసే వరకు శక్తిని ఇస్తుంది. కనుక టిఫిన్ గా ఆరోగ్యకరమైన ఆహారాలను తీసుకోవడం ముఖ్యం. ఎవరైనా సరైన అల్పాహారం తీసుకోక పోయినా లేదా అల్పాహారంలో ఆరోగ్యకరమైనవి తినకపోయినా త్వరగా అలసిపోవడమే కాదు త్వరగా స్నాక్స్ ని తినాలని కోరుకుంటారు. ఇలా అనారోగ్యకరమైన స్నాక్స్ తినడం వల్ల బరువు పెరుగుతారు. భారతదేశంలో చాలా మంది ఉదయం టీతో రోజుని ప్రారంభిస్తారు. అల్పాహారం పేరుతో టీతో పాటు కుకీలు, బిస్కెట్లు, నమ్కీన్ మొదలైన వాటిని తీసుకుంటారు. ఇవి శరీరానికి దాదాపు ఎటువంటి పోషకాలను అందించవు. పైగా ఆరోగ్యానికి హానికరం. ఉప్పు కలిపిన స్నాక్స్, టీతో బిస్కెట్లు వంటివి తినడం అసిడిటీకి కారణమవుతాయి. ఆరోగ్యకరమైన అల్పాహారం తీసుకోవడం కూడా ముఖ్యం. ఎందుకంటే రాత్రంతా ఏమీ తినకపోవడంతో కడుపు ఖాళీగా ఉంటుంది. కనుక ఉదయం తీసుకునే అల్పాహారం మధ్యాహ్నం భోజనం చేసే వరకు శక్తిని ఇస్తుంది. కనుక టిఫిన్ గా ఆరోగ్యకరమైన ఆహారాలను తీసుకోవడం ముఖ్యం. ఎవరైనా సరైన అల్పాహారం తీసుకోక పోయినా లేదా అల్పాహారంలో ఆరోగ్యకరమైనవి తినకపోయినా త్వరగా అలసిపోవడమే కాదు త్వరగా స్నాక్స్ ని తినాలని కోరుకుంటారు. ఇలా అనారోగ్యకరమైన స్నాక్స్ తినడం వల్ల బరువు పెరుగుతారు.

1 / 7

ఆరోగ్యంగా ఉండటానికి మీరు మీ ఆహారంలో వివిధ రకాల ధాన్యాలతో చేసిన ఆహారాన్ని చేర్చుకోవాలి, ఎందుకంటే ఇవి శరీరంలోని పోషకాల లోపాన్ని తీరుస్తాయి. వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారు. ఈ రోజు ఆరోగ్యకరమైన అల్పాహారాల గురించి ఈ రోజు తెలుసుకుంటాము. ఇవి చాలా ఆరోగ్యకరమైనవి కూడా. ఆరోగ్యంగా ఉండటానికి మీరు మీ ఆహారంలో వివిధ రకాల ధాన్యాలతో చేసిన ఆహారాన్ని చేర్చుకోవాలి, ఎందుకంటే ఇవి శరీరంలోని పోషకాల లోపాన్ని తీరుస్తాయి. వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారు. ఈ రోజు ఆరోగ్యకరమైన అల్పాహారాల గురించి ఈ రోజు తెలుసుకుంటాము. ఇవి చాలా ఆరోగ్యకరమైనవి కూడా.

2 / 7

తెప్లా: గుజరాతీ ప్రజల అల్పాహారం. తెప్లా, రుచికరమైనది మాత్రమే కాదు. పోషకాలతో కూడా నిండి ఉంటుంది. ఎందుకంటే చాలా మంది దీనిని మల్టీగ్రెయిన్, సాధారణంగా చిక్‌పా , మిల్లెట్ పిండి, గోధుమ పిండితో తయారు చేస్తారు. శీతాకాలంలో కసూరి మెంతిని తెప్లాలో కూడా ఉపయోగిస్తారు. ఇది మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. తెప్లాను వేయించడానికి, శుద్ధి చేసిన నూనెకు బదులుగా దేశీ నెయ్యి లేదా ఇంట్లో తయారుచేసిన వెన్నను ఉపయోగించవచ్చు.

తెప్లా: గుజరాతీ ప్రజల అల్పాహారం. తెప్లా, రుచికరమైనది మాత్రమే కాదు. పోషకాలతో కూడా నిండి ఉంటుంది. ఎందుకంటే చాలా మంది దీనిని మల్టీగ్రెయిన్, సాధారణంగా చిక్‌పా , మిల్లెట్ పిండి, గోధుమ పిండితో తయారు చేస్తారు. శీతాకాలంలో కసూరి మెంతిని తెప్లాలో కూడా ఉపయోగిస్తారు. ఇది మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. తెప్లాను వేయించడానికి, శుద్ధి చేసిన నూనెకు బదులుగా దేశీ నెయ్యి లేదా ఇంట్లో తయారుచేసిన వెన్నను ఉపయోగించవచ్చు.

3 / 7

మల్టీగ్రెయిన్ పిండి: పెసర పప్పు, శనగపిండి, సుజీ, మొక్కజొన్న పిండి కలిపి మల్టీగ్రెయిన్ చీలా తయారు చేసుకుని అల్పాహారంగా తినవచ్చు. రోజువారీ ఇబ్బందులను నివారించడానికి అన్ని పదార్థాలను కలిపి రుబ్బుకుని సిద్ధంగా ఉంచుకోవచ్చు. ఈ చీలాకు వివిధ రకాల కూరగాయలను జోడించడం వల్ల ఇది మరింత ఆరోగ్యకరమైన అల్పాహారంగా మారుతుంది. మల్టీగ్రెయిన్ పిండి: పెసర పప్పు, శనగపిండి, సుజీ, మొక్కజొన్న పిండి కలిపి మల్టీగ్రెయిన్ చీలా తయారు చేసుకుని అల్పాహారంగా తినవచ్చు. రోజువారీ ఇబ్బందులను నివారించడానికి అన్ని పదార్థాలను కలిపి రుబ్బుకుని సిద్ధంగా ఉంచుకోవచ్చు. ఈ చీలాకు వివిధ రకాల కూరగాయలను జోడించడం వల్ల ఇది మరింత ఆరోగ్యకరమైన అల్పాహారంగా మారుతుంది.

4 / 7

సుజీ ఉప్మా లేదా పాన్‌కేక్: ఉదయం గోధుమలతో చేసిన లేదా సుజీ ఉపయోగించి ఉప్మా లేదా పాన్కేక్ తయారు చేసుకోవచ్చు. ఈ రెండు ఆహారాలు కడుపుని ఎక్కువసేపు నిండుగా ఉంచుతాయి. పోషకాలతో కూడా సమృద్ధిగా ఉంటాయి. ఈ రెండు విషయాలలోనూ నూనెను పరిమిత పరిమాణంలో ఉపయోగిస్తారు. కనుక ఇది ఫిట్‌నెస్ దృక్కోణంలో కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. సుజీ ఉప్మా లేదా పాన్‌కేక్: ఉదయం గోధుమలతో చేసిన లేదా సుజీ ఉపయోగించి ఉప్మా లేదా పాన్కేక్ తయారు చేసుకోవచ్చు. ఈ రెండు ఆహారాలు కడుపుని ఎక్కువసేపు నిండుగా ఉంచుతాయి. పోషకాలతో కూడా సమృద్ధిగా ఉంటాయి. ఈ రెండు విషయాలలోనూ నూనెను పరిమిత పరిమాణంలో ఉపయోగిస్తారు. కనుక ఇది ఫిట్‌నెస్ దృక్కోణంలో కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.

5 / 7

**ఓట్స్**: అల్పాహారంలో ఓట్స్ తినడం కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఓట్స్ తో తయారు చేసే ఓట్ ఆహారంలో ఫైబర్, ప్రోటీన్, మాంగనీస్, ఫాస్పరస్, రాగి, ఇనుము, సెలీనియం, విటమిన్ బి1, జింక్, మెగ్నీషియం వంటి అనేక పోషకాలు ఉన్నాయి. ఇవి మీకు శక్తిని ఇవ్వడంలో పాటు మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో ప్రభావవంతంగా ఉంటాయి.


**ఓట్స్**: అల్పాహారంలో ఓట్స్ తినడం కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఓట్స్ తో తయారు చేసే ఓట్ ఆహారంలో ఫైబర్, ప్రోటీన్, మాంగనీస్, ఫాస్పరస్, రాగి, ఇనుము, సెలీనియం, విటమిన్ బి1, జింక్, మెగ్నీషియం వంటి అనేక పోషకాలు ఉన్నాయి. ఇవి మీకు శక్తిని ఇవ్వడంలో పాటు మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో ప్రభావవంతంగా ఉంటాయి.

6 / 7

**బార్లీ**: ఆరోగ్యకరమైన అల్పాహారంగా బార్లీ వంటకాలు బెస్ట్ ఎంపిక. బార్లీ కిచిడి, బార్లీ ఉప్మా, బార్లీ గంజిని ఉదయమే అల్పాహారంగా తీసుకోవచ్చు. బార్లీ గంజిని సిద్ధం చేయడానికి ఎక్కువ సమయం పట్టదు. ఫైబర్ కూడా సమృద్ధిగా ఉంటుంది. బార్లీ శీతలీకరణ ప్రభావాన్ని కలిగి ఉన్న ధాన్యం కనుక వేసవి కాలంలో బార్లీ గంజిని తీసుకోవాలి. మీరు పాలతో తీపి గంజి చేయవచ్చు లేదా ఉప్పు గంజిని పెసలుతో కలిపి తయారు చేసుకోవచ్చు. దీనికి వేరుశనగపప్పు జోడించడం వల్ల రుచితో పాటు పోషకాలు కూడా పెరుగుతాయి.

**బార్లీ**: ఆరోగ్యకరమైన అల్పాహారంగా బార్లీ వంటకాలు బెస్ట్ ఎంపిక. బార్లీ కిచిడి, బార్లీ ఉప్మా, బార్లీ గంజిని ఉదయమే అల్పాహారంగా తీసుకోవచ్చు. బార్లీ గంజిని సిద్ధం చేయడానికి ఎక్కువ సమయం పట్టదు. ఫైబర్ కూడా సమృద్ధిగా ఉంటుంది. బార్లీ శీతలీకరణ ప్రభావాన్ని కలిగి ఉన్న ధాన్యం కనుక వేసవి కాలంలో బార్లీ గంజిని తీసుకోవాలి. మీరు పాలతో తీపి గంజి చేయవచ్చు లేదా ఉప్పు గంజిని పెసలుతో కలిపి తయారు చేసుకోవచ్చు. దీనికి వేరుశనగపప్పు జోడించడం వల్ల రుచితో పాటు పోషకాలు కూడా పెరుగుతాయి.

## ఇవి తింటే కొలెస్ట్రాల్ కంట్రోల్ లో ఉంటుంది.. గుండెకు మంచిదంటున్నారు నిపుణులు..!



ప్రస్తుత కాలంలో చెడు కొలెస్ట్రాల్ సమస్య చాలా మందిని వేధిస్తోంది. ఇది గుండె ఆరోగ్యానికి ముప్పుగా మారుతోంది. ప్రాసెస్డ్ ఫుడ్ కు బదులుగా డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. రోజూ కొన్ని గింజలను మితంగా తింటే శరీరానికి శక్తి లభించడంతో పాటు గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇప్పటి జీవనశైలి కారణంగా కొలెస్ట్రాల్ స్థాయిలు బాగా పెరిగిపోతున్నాయి. పనిలో ఒత్తిడి, శారీరక శ్రమ తగ్గిపోవడం, వేళకు తినకపోవడం, సరైన ఆహారపు అలవాట్లు లేకపోవడం వంటి కారణాలు చెడు కొలెస్ట్రాల్ పెరగడానికి దారితీస్తున్నాయి. ఇది గుండె ఆరోగ్యానికి ముప్పుగా మారవచ్చు. ఈ సమస్యను ఎదుర్కోవడం కోసం సరైన ఆహారం తీసుకోవడం అవసరం. బాదంలో ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. రోజూ కొన్ని బాదం గింజలు నానబెట్టి తింటే.. శరీరానికి శక్తి అందడమే కాకుండా కొలెస్ట్రాల్ స్థాయిలు సమతుల్యంగా ఉంటాయి. బాదం వల్ల గుండె పనితీరు మెరుగవుతుంది. సహజమైన తీపి కలిగిన ఖర్జూరాల్లో పాలీఫినాల్స్ ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ తగ్గించడంలో సహాయపడతాయి. రోజూ 2 లేదా 3 ఖర్జూరాలు తినడం వల్ల గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడుతుంది. పిస్తా గింజల్లో పోషకాలు అధికంగా లభిస్తాయి. ఇవి శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తొలగించడంలో సహకరిస్తాయి. ఉదయాన్నే 5 నుంచి 6 పిస్తా తినటం వల్ల మంచి ఫలితాలు కనిపిస్తాయి. ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా లభించే వాల్ నట్స్ గుండెకు ఎంతో మేలు చేస్తాయి. ఇవి మంచి కొవ్వులను పెంచుతూ.. చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించే లక్షణం కలిగి ఉంటాయి. ఎండుద్రాక్షలో సహజ తీపిదనంతో పాటు విటమిన్ లు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. రాత్రిపూట నానబెట్టి ఉదయం తినటం చాలా మంచిది. జీడిపప్పులో హెల్తీ ఫ్యాట్స్ ఉన్నాయి. ఇవి శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సాయపడతాయి. అయితే ఎక్కువగా కాకుండా మితంగా రోజూ కొన్ని తీసుకోవాలి. ప్రూన్స్ ఎండబెట్టిన పండ్లు. ఇవి ఫైబర్‌తో నిండి ఉంటాయి. ఫైబర్ వల్ల కొలెస్ట్రాల్ కరిగిపోతుంది. వీటిని స్నాక్ లా లేదా సలాడ్ లో కలిపి తినొచ్చు. పెకాన్స్ అనే గింజల్లో అధికంగా ఫైబర్ ఉంటుంది. ఇవి చెడు కొలెస్ట్రాల్ తగ్గించి గుండెను కాపాడతాయి. శరీర బరువు నియంత్రించడంలో కూడా సహాయపడతాయి. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగడం అనేక సమస్యలకు కారణమవుతుంది. అలాంటి పరిస్థితులు ఎదురుకాకుండా ఉండాలంటే ప్రాసెస్డ్ ఫుడ్ కి బదులుగా డ్రై ఫ్రూట్స్ ను ఆహారంలో చేర్చాలి. ఇవి ఆరోగ్యంగా ఉండేందుకు సహాయపడతాయి, గుండెను కాపాడతాయి. ప్రతిరోజూ తగిన మోతాదులో తీసుకుంటే మెరుగైన ఆరోగ్యాన్ని పొందొచ్చు. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

# పాకిస్తాన్‌లా బ్రోకర్ పనులు భారత్ ఎప్పటికీ చేయదు

## ట్రంప్‌తో ఫోన్‌లో ప్రధాని మోదీ మాట్లాడారు: జైశంకర్



పశ్చిమ ఆసియాలో ( ఇరాన్-అమెరికా మధ్య) నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై భారత ప్రభుత్వం బుధవారం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో.. ప్రాంతీయ సుస్థిరత కోసం భారత్ తీసుకుంటున్న చర్యలను, అంతర్జాతీయ వేదికలపై అనుసరిస్తున్న వ్యూహాలను ప్రభుత్వం వివరించింది.అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోన్ ద్వారా సంభాషించిన మరుసటి రోజే ఈ సమావేశం జరగడం గమనార్హం. పశ్చిమ ఆసియాలో జరుగుతున్న యుద్ధం కేవలం ఆ ప్రాంతానికే పరిమితం కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఒక్కరినీ ప్రభావితం చేస్తోందని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు. ఈ యుద్ధానికి తక్షణమే ముగింపు పలకాలి అన్నదే భారత ఆకాంక్ష అని ఆయన ట్రంప్‌కు స్పష్టం చేశారు. ఉద్రిక్తతలను తగ్గించి, దౌత్యపరమైన చర్చల ద్వారా శాంతిని నెలకొల్పాలని భారత్ కోరుకుంటోందని తెలిపారు.విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఈ సమావేశంలో ప్రతిపక్షాల ప్రశ్నలకు సూటిగా సమాధానమిచ్చారు. అమెరికా-ఇరాన్ మధ్య పాకిస్థాన్ మధ్యవర్తిగా వ్యవహరిస్తోందన్న వార్తలపై ఆయన స్పందిస్తూ.. ఇది కొత్త విషయమేమీ కాదని పేర్కొన్నారు. 1981 నుండి పాకిస్థాన్ ఇటువంటి పాత్రనే పోషిస్తోందని గుర్తు చేశారు. ముఖ్యంగా, భారతదేశం తన సమస్యల పరిష్కారం కోసం ఇతర దేశాల మధ్యవర్తిత్వం కోరే దళారీ దేశంగా ఉండదని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితులను భారత విదేశాంగ విధాన వైఫల్యంగా కొందరు విమర్శించడాన్ని ఆయన తోసిపుచ్చారు. ఒకవేళ నేటి పరిస్థితిని వైఫల్యంగా భావిస్తే, గత దశాబ్దాలలో అనుసరించిన విధానాలకు కూడా అదే వర్తిస్తుందని ఆయన చురకలంటించారు.ఇరాన్ మా షరతులకు ఒప్పుకుంది..అణ్వాయుధాలు విడిచిపెడుతోంది..ట్రంప్ సంచలన ప్రకటన..ఇరాన్ మా షరతులకు ఒప్పుకుంది..అణ్వాయుధాలు విడిచిపెడుతోంది..ట్రంప్ సంచలన ప్రకటన..విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ పశ్చిమ ఆసియాలోని క్షేత్రస్థాయి పరిస్థితులపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. ముఖ్యంగా హార్ముజ్ జలసంధి యొక్క వ్యూహాత్మక ప్రాముఖ్యతను ఆయన వివరించారు. ప్రపంచ చమురు సరఫరాలో ఇది కీలకమైన మార్గం కావడంతో.. ఇక్కడ ఉద్రిక్తతలు పెరిగితే భారత ఇంధన సరఫరాపై ప్రభావం పడే అవకాశం ఉంది. అయితే, ప్రస్తుతానికి భారతదేశం వద్ద తగినంత చమురు, గ్యాస్ నిల్వలు ఉన్నాయని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం భరోసా ఇచ్చింది.ప్రభుత్వ వివరణతో ప్రతిపక్ష పార్టీలు, ముఖ్యంగా కాంగ్రెస్ పూర్తిగా సంతృప్తి చెందలేదు. ఈ అంతర్జాతీయ సంక్షోభంపై పార్లమెంటు ఉభయ సభలలో సమగ్ర చర్చ జరగాలని వారు డిమాండ్ చేశారు. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ హత్య వార్తలు మరియు తదనంతర పరిణామాలు భారత విదేశీ ప్రయోజనాలపై చూపే ప్రభావంపై మరింత స్పష్టత కావాలని కోరారు.ఈ సమావేశంలో హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, పెట్రోలియం మంత్రి హార్దీప్ సింగ్ పూరి తదితరులు పాల్గొన్నారు. ఉద్రిక్తతలు పెరగకుండా అప్రమత్తంగా ఉండాలని, అదే సమయంలో జాతీయ ప్రయోజనాలకు భంగం కలగకుండా చూడాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# ఇరాన్ యుద్ధం దేశంలో అత్యవసర పరిస్థితి విధింపు

## ఆర్థిక స్థిరత్వం కోసం ఫిలిప్పీన్స్ కీలక నిర్ణయం

మధ్యప్రాచ్య దేశం ఇరాన్‌తో నెలకొన్న యుద్ధ వాతావరణం దెబ్బకు అంతర్జాతీయ చమురు సరఫరాలో ఏర్పడుతున్న ఆటంకాలను దృష్టిలో ఉంచుకుని, ఫిలిప్పీన్స్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా 'జాతీయ ఇంధన అత్యవసర పరిస్థితి'ని (చీఫ్ఱశీఅఝశ్రీ ఖీబవశ్రీ జుఎవతీస్త్రవఅఎవ) ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా మధ్యప్రాచ్య సంఘర్షణల నేపథ్యంలో ఇటువంటి కఠిన నిర్ణయం తీసుకున్న మొదటి దేశంగా ఫిలిప్పీన్స్ నిలిచింది. ఈ మేరకు ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ జూనియర్ మంగళవారం ఒక కార్యనిర్వాహక ఉత్తర్వును జారీ చేస్తూ, దేశానికి ఇంధన సరఫరా నిలిచిపోయే ఆసన్న ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో 2020లో కోవిడ్ మహమ్మారి సమయంలో ఇటువంటి అత్యవసర పరిస్థితిని విధించిన ఫిలిప్పీన్స్, ఇప్పుడు ఆర్థిక స్థిరత్వం కోసం మళ్లీ అదే బాట పట్టింది.ఫిలిప్పీన్స్ తన చమురు అవసరాలలో దాదాపు 98 శాతాన్ని పర్షియన్ గల్ఫ్ దేశాల నుండే దిగుమతి చేసుకుంటుంది. మార్చి 20 నాటికి అందిన సమాచారం ప్రకారం..ఆ దేశం వద్ద కేవలం 45 రోజులకు సరిపడా చమురు నిల్వలు మాత్రమే ఉన్నాయి. ఈ నేపథ్యంలో, ఇంధన సరఫరాలో స్థిరత్వాన్ని కాపాడటం, నిత్యావసర సేవలు ప్రజలకు అందేలా చూడటం, ఆర్థిక కార్యకలాపాలు కుంటుపడకుండా తక్షణ చర్యలు తీసుకోవడం అత్యవసరమని మార్కోస్ ప్రభుత్వం భావిస్తోంది. ఈ అత్యవసర పరిస్థితి ప్రకటన సాధారణంగా ఏడాది పాటు అమలులో ఉంటుంది. అయితే అధ్యక్షుడు దీనిని ఎప్పుడైనా పొడిగించే లేదా ఎత్తివేసే అధికారాన్ని కలిగి ఉంటారు.ఫిబ్రవరి 28న ఇరాన్‌తో యుద్ధం మొదలైనప్పటి నుండి ఫిలిప్పీన్స్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు రెట్టింపు కంటే ఎక్కువగా పెరగడం సామాన్యుడిపై భారాన్ని పెంచింది. తమ పొరుగు దేశాలైన ఇండోనేషియా, మలేషియా లేదా థాయిలాండ్ మాదిరిగా ఫిలిప్పీన్స్ విస్తృతమైన ఇంధన రాయితీలను (గాబఎంఅఱఅవం) అందించడం లేదు. అయినప్పటికీ, రవాణా రంగంపై పడే ప్రభావాన్ని తగ్గించడానికి మోటార్‌సైకిల్ టాక్సీ డ్రైవర్లు, ఇతర ప్రజా రవాణా కార్మికులకు ఒక్కొక్కరికి 5,000 పెసోల (వి83) చొప్పున ఆర్థిక సహాయం అందించడం ప్రారంభించింది. ఇది పెరిగిన ఇంధన ధరల నుండి వారికి కొంత ఉపశమనాన్ని ఇస్తుందని ప్రభుత్వం ఆశిస్తోంది.భారతదేశంలో లాక్‌డౌన్.. గూగుల్‌లో తెగ వెతికేస్తున్న నెటిజన్లు.. వెస్ట్ ఆసియా దేశాల్లో

ఎమర్జెన్సీ ప్రకటన..భారతదేశంలో లాక్‌డౌన్.. గూగుల్‌లో తెగ వెతికేస్తున్న నెటిజన్లు.. వెస్ట్ ఆసియా




దేశాల్లో ఎమర్జెన్సీ ప్రకటన..ఈ అత్యవసర పరిస్థితిని సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఒక ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఇంధనంతో పాటు ఆహారం, మందులు, వ్యవసాయ ఉత్పత్తులు వంటి నిత్యావసరాల లభ్యతను నిరంతరం పర్యవేక్షిస్తుంది. ఇంధన నిల్వలను పెంచేందుకు, అక్రమ నిల్వలను అరికట్టేందుకు ఇంధన శాఖకు ప్రత్యేక అధికారాలను కల్పించారు. దీనితో పాటు, ప్రభుత్వ రంగ ఇంధన సంస్థలు విదేశాల నుండి ముడి చమురును కొనుగోలు చేసేటప్పుడు, ఒప్పంద మొత్తంలో 15 శాతం కంటే ఎక్కువ మొత్తాన్ని ముందస్తుగా చెల్లించేందుకు (గాంఞుఅవ ౖఞఎవత్) అధ్యక్ష కార్యాలయం అనుమతినిచ్చింది. ఈ చర్యలన్నీ దేశంలో ఇంధన భద్రతను కాపాడటానికి, భవిష్యత్తులో తలెత్తే తీవ్ర ఆర్థిక పరిణామాల నుండి ప్రజలను రక్షించడానికి దోహదపడతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

# యుద్ధంపై ఇరాన్ కీలక ప్రకటన

## భారీ సైనిక దాడులు చేస్తామంటున్న ట్రంప్

## అసలేం జరుగుతోంది



పశ్చిమ ఆసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్న ప్రస్తుత తరుణంలో.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన 15-సూత్రాల శాంతి ప్రణాళికను సమీక్షిస్తున్నట్లు ఇరాన్ ప్రకటించడం అంతర్జాతీయంగా పెను సంచలనం సృష్టిస్తోంది. అయితే, ఈ ప్రతిపాదనను పరిశీలిస్తున్నప్పటికీ, అమెరికాతో నేరుగా చర్చలు జరిపే ఉద్దేశం తమకు లేదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి స్పష్టం చేశారు.కేవలం మధ్యవర్తుల ద్వారానే సందేశాలు అందుతున్నాయని, దీనిని తాము అధికారిక సంభాషణగా పరిగణించడం లేదని ఆయన పేర్కొన్నారు. ఇరాన్ యుద్ధాన్ని కోరుకోవడం లేదని, కానీ తమ షరతులకు లోబడి శాశ్వత పరిష్కారాన్ని మాత్రమే ఆశిస్తున్నట్లు ఆయన ప్రభుత్వ టెలివిజన్ ద్వారా వెల్లడించారు. ముఖ్యంగా ఏదైనా కాల్పుల విరమణ ఒప్పందం కుదిరితే, అందులో లెబనాన్‌ను కూడా తప్పనిసరిగా చేర్చాలని ఇరాన్ గట్టిగా డిమాండ్ చేస్తోంది.ఈ పరిణామాల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పందిస్తూ. నాయకులు తీవ్రమైన భయాందోళనలో ఉన్నారని వ్యాఖ్యానించారు. ఒకవైపు తమ దేశ ప్రజల నుండి ఎదురయ్యే తిరుగుబాటు, మరోవైపు అమెరికా సైనిక చర్యల వల్ల ప్రాణాపాయం పొంచి ఉండటంతో, ఇరాన్ పాలకులు లోలోపల ఒప్పందం కోసం తపిస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు.పాకిస్తాన్ ద్వారా పంపినట్లు చెబుతున్న ఈ 15-సూత్రాల ప్రతిపాదనలో ఇరాన్‌కు అత్యంత కఠినమైన షరతులు విధించారు. అందులో ముఖ్యంగా ఇరాన్ వద్ద ఉన్న సుసంపన్నమైన యురేనియం నిల్వలను తొలగించడం, క్షిపణి కార్యక్రమాలను అరికట్టడం, ప్రాంతీయంగా ఇతర సాయుధ గ్రూపులకు ఇచ్చే ఆర్థిక మద్దతును నిలిపివేయడం వంటి కీలక అంశాలు ఉన్నాయి.పాకిస్తాన్‌లా బ్రోకర్ పనులు భారత్ ఎప్పటికీ చేయదు.. ట్రంప్‌తో ఫోన్‌లో ప్రధాని మోదీ మాట్లాడారు: జైశంకర్పాకిస్తాన్‌లా బ్రోకర్ పనులు భారత్ ఎప్పటికీ చేయదు.. ట్రంప్‌తో ఫోన్‌లో ప్రధాని మోదీ మాట్లాడారు: జైశంకర్మరోవైపు, క్షేత్రస్థాయిలో పరిస్థితి అత్యంత భయంకరంగా మారుతోంది. ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన సైనిక దాడుల్లో ఇరాన్ సర్వోన్నత నాయకుడు అయతోల్లా అలీ ఖమేనీ హతమవ్వడం ఉద్రిక్తతలను పరాకాష్టకు చేర్చింది. దీనికి ప్రతీకారంగా ఇరాన్ చేపట్టిన చర్యల వల్ల హార్ముజ్ జలసంధిలో వాణిజ్య మార్గాలు మూతపడ్డాయి.ప్రపంచ చమురు, సహజ వాయువు సరఫరాలో ఐదోవంతు ఈ మార్గం గుండానే జరుగుతుంది కాబట్టి, అంతర్జాతీయ మార్కెట్లో ఇంధన ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఇది ప్రపంచ ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీస్తోంది. ఇరాన్ ఈ వ్యూహాత్మక జలమార్గాన్ని అడ్డుపెట్టుకుని అమెరికా, దాని మిత్రదేశాలపై ఒత్తిడి పెంచేందుకు ప్రయత్నిస్తోంది.ఈ క్లిష్ట సమయంలో వైట్ హౌస్ మరింత దూకుడుగా వ్యవహరిస్తోంది. ఒకవేళ ఇరాన్ ఈ ప్రతిపాదనలకు అంగీకరించకపోతే, గతంలో ఎన్నడూ చూడని రీతిలో భారీ సైనిక దాడులను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఇందుకోసం పెంటగాన్ "ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ" పేరుతో వేలాది మంది వైమానిక దళాలను, భారీ నౌకా దళాలను గల్ఫ్ ప్రాంతానికి పంపుతోంది.ఇప్పటికే మెరైన్ యూనిట్లు అక్కడికి బయలుదేరాయి. ఇది అవసరమైతే భూతల దాడికి దారితీసే అవకాశం ఉంది. ఇజ్రాయెల్ సైన్యం కూడా టెహ్రాన్‌లోని నివాస ప్రాంతాలు, నౌకా నిర్మాణ కేంద్రాలపై దాడులను కొనసాగిస్తూనే ఉంది. మొత్తానికి, పశ్చిమ ఆసియా సంక్షోభం ఒక నిర్ణయాత్మక దశకు చేరుకుంది. ఇక్కడ దౌత్యం గెలుస్తుందో లేదా మరో భారీ యుద్ధం సంభవిస్తుందో అన్నది ఇరాన్ ఇచ్చే తుది సమాధానంపై ఆధారపడి ఉంటుంది.

# ఇన్ఫోసిస్‌లో భారీ మార్పులు సలీల్

## పరేఖ్ పదవీ కాలం పెంపు తదుపరి చైర్మన్ ఆయనేనా



భారతీయ ఐటీ రంగంలో రెండో అతిపెద్ద సంస్థ అయిన ఇన్ఫోసిస్ ప్రస్తుతం ఒక కీలకమైన దశలో ఉంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికత ఐటీ పరిశ్రమ స్వరూపాన్నే మార్చేస్తున్న తరుణంలో కంపెనీ తన నాయకత్వంలో స్థిరత్వాన్ని కోరుకుంటోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుత సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ సలీల్ పరేఖ్‌కు మరోసారి పదవీ కాలాన్ని పొడిగించే అవకాశం ఉన్నట్లు సమాచారం. అయితే ఈసారి ఆయనకు 1 నుండి 2 ఏళ్ల స్వల్ప కాలానికి మూడవ విడత బాధ్యతలు అప్పగించి, ఆ తర్వాత ఆయనను కంపెనీ తదుపరి చైర్మన్‌గా నియమించే దిశగా చర్చలు జరుగుతున్నాయి.ఏఐ వ్యూహం, ఆర్థిక సవాళ్లుగత నెలలోనే ఇన్ఫోసిస్ తన భవిష్యత్ ఏఐ వ్యూహాన్ని ఆవిష్కరించింది. కేవలం సర్వీస్ ప్రొవైడర్ గా మాత్రమే కాకుండా, ఏఐ-ఫస్ట్ కంపెనీగా ఎదగాలని ఇన్ఫోసిస్ లక్ష్యంగా పెట్టుకుంది. అయితే అంతర్జాతీయంగా ఆర్థిక పరిస్థితులు ప్రస్తుతం ఆశాజనకంగా లేవు. అమెరికా, యూరప్ మార్కెట్లలో ఐటీ వ్యయాలు తగ్గడం ఇన్ఫోసిస్‌కు సవాలుగా మారింది. ఇలాంటి క్లిష్ట సమయంలో అనుభవజ్ఞుడైన సలీల్ పరేఖ్ నాయకత్వం కంపెనీకి ఎంతో అవసరమని బోర్డు భావిస్తోంది. ఆయన హయాంలోనే కంపెనీ అనేక మైలురాళ్లను అధిగమించి, డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్‌లో ముందంజలో నిలిచింది.చైర్మన్ పదవి వైపు అడుగులుసలీల్ పరేఖ్ పదవీ కాలం పొడిగింపు అనేది కేవలం తాత్కాలిక నిర్ణయం మాత్రమే కాదు, అది ఒక పెద్ద మార్పుకు నాంది అని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇన్ఫోసిస్ వ్యవస్థాపకులలో ఒకరైన నందన్ నిలేకని తర్వాత ఆ చైర్మన్ బాధ్యతలను స్వీకరించడానికి సలీల్ పరేఖ్ సరైన వ్యక్తి అని కంపెనీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. సీఈఓ నుండి చైర్మన్‌గా ఆయనను ప్రమోట్ చేయడం ద్వారా కంపెనీలో ఒక స్మూత్ లీడర్‌షిప్ ట్రాన్సిషన్ (నాయకత్వ మార్పిడి) జరుగుతుందని బోర్డు ఆశిస్తోంది. దీనివల్ల కంపెనీ కొత్త ఏఐ ప్రాజెక్టులపై దృష్టి పెడుతూనే, పాత క్లయింట్లతో సంబంధాలను బలంగా ఉంచుకోగలదు.భవిష్యత్తుపై నమ్మకంమొత్తానికి ఇన్ఫోసిస్ తన భవిష్యత్తును సురక్షితం చేసుకునేందుకు పావులు కదుపుతోంది. సాంకేతిక మార్పులు వేగంగా జరుగుతున్నప్పుడు నాయకత్వంలో మార్పులు జరిగితే కంపెనీ స్థిరత్వం దెబ్బతినే ప్రమాదం ఉంది. అందుకే సలీల్ పరేఖ్‌కు మరో విడత అవకాశం ఇచ్చి, ఆ తర్వాత ఉన్నత పదవికి ప్రమోట్ చేయడం ద్వారా కంపెనీ తన ఇన్వెస్టర్లకు, ఉద్యోగులకు ఒక సానుకూల సంకేతాన్ని ఇస్తోంది. ఏఐ యుగంలో ఇన్ఫోసిస్ ఏ మేరకు రాణిస్తుందో చూడాలంటే సలీల్ పరేఖ్ తీసుకోబోయే తదుపరి నిర్ణయాల కోసం వేచి చూడాల్సిందే.

# హైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ కొరత

## క్లారిటీ ఇచ్చిన పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్







హైదరాబాద్ నగరంలో పెట్రోల్, డీజిల్ కోసం ప్రజలు క్యూ కట్టారు. ఇరాన్ యుద్ధం కారణంగా తెలంగాణ రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందంటూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి.అయితే ప్రజల్లో విపరీతంగా వ్యాపిస్తున్న ఈ వార్తల్లో ఏమాత్రం నిజం లేదని తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ స్పష్టమైన ప్రకటన విడుదల చేసింది.రాష్ట్రవ్యాప్తంగా ఇంధన నిల్వలు నిండుకున్నాయని వస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, వినియోగదారులు అనవసరంగా ఆందోళన చెందాల్సిన పని లేదని అసోసియేషన్ భరోసా ఇచ్చింది. ప్రభుత్వ రంగ సంస్థలైన హెచ్‌పీసీఎల్, ఐఓసీఎల్, బీపీసీఎల్ వంటి కంపెనీల వద్ద రాష్ట్ర అవసరాలకు మించి సరిపడా ఇంధన నిల్వలు అందుబాటులో ఉన్నాయని.. సరఫరా గొలుసులో ఎలాంటి అంతరాయం లేదని వారు వివరించారు.ప్రస్తుతం బంకుల వద్ద కనిపిస్తున్న విపరీతమైన రద్దీకి ప్రధాన కారణం ప్రజల్లో నెలకొన్న భయమేనని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఇంధనం దొరకదేమోననే ఆందోళనతో వాహనదారులు ఒక్కసారిగా బంకులకు పోటెత్తడం, ప్రతి ఒక్కరూ తమ వాహనాల్లో 'ఫుల్ ట్యాంక్' చేయించుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వడం వల్ల బంకుల్లో ఉన్న నిల్వలు సాధారణం కంటే చాలా వేగంగా ఖాళీ అవుతున్నాయి. ఒక బంకులో స్టాక్ అయిపోయిన తర్వాత, డిపోల నుండి మళ్ళీ ట్యాంకర్లు వచ్చి నింపడానికి కొంత సమయం పడుతుంది. ఈ స్వల్ప కాల వ్యవధిలో 'నో స్టాక్' బోర్డులు దర్శనమిస్తుండటంతో, ప్రజలు దానిని శాశ్వత కొరతగా భావించి మరింత ఆందోళనకు గురవుతున్నారు. ఇది ఒక రకమైన కృత్రిమ రద్దీకి దారితీసిందని బంకుల యజమానులు వాపోతున్నారు. హైదరాబాద్‌లో పెట్రోల్ కష్టాలు.. బంకుల దగ్గర భారీ క్యూలు.. అసలు కారణం ఇదే! హైదరాబాద్‌లో పెట్రోల్ కష్టాలు.. బంకుల దగ్గర భారీ క్యూలు.. అసలు కారణం ఇదే!ముఖ్యంగా హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి, అమీర్‌పేట, సికింద్రాబాద్, ఖైరతాబాద్ వంటి ప్రధాన ప్రాంతాల్లో తెల్లవారుజాము నుంచే పెట్రోల్ బంకులు వాహనదారులతో కిక్కిరిసిపోతున్నాయి. ఆటోలు, కార్లు, ద్విచక్ర వాహనాలు కిలోమీటర్ల మేర క్యూలో నిలబడటంతో ట్రాఫిక్ సమస్యలు కూడా తలెత్తుతున్నాయి. పశ్చిమ ఆసియాలో జరుగుతున్న యుద్ధం కారణంగా అంతర్జాతీయంగా చమురు సరఫరా ఆగిపోతుందనే వదంతులు వేగంగా వ్యాపించడమే ఈ గందరగోళానికి మూలకారణమని తెలుస్తోంది. బంకుల వద్ద సిబ్బంది ఎంతగా నచ్చజెప్పినా, ముందస్తుగా నిల్వ ఉంచుకోవాలనే ఆత్రుతతో జనం గంటల తరబడి వేచి ఉంటున్నారు.ఈ పరిస్థితిపై అటు ప్రభుత్వం, ఇటు పౌర సరఫరాల శాఖ అధికారులు కూడా స్పందించారు. నగరానికి, రాష్ట్రానికి అవసరమైనంత ఇంధనం నిల్వలు నిరంతరం అందుబాటులో ఉంటాయని, పుకార్లను నమ్మి ప్రజలు ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేశారు. అనవసరంగా బంకుల వద్ద క్యూ కట్టడం వల్ల నిజంగా అత్యవసర పనులు ఉన్నవారికి ఇబ్బందులు కలుగుతాయని వారు హెచ్చరించారు. ప్రజలు సంయమనం పాటించి, సాధారణంగా తమకు ఎంత అవసరమో అంత మాత్రమే ఇంధనాన్ని కొనుగోలు చేస్తే, ఈ కృత్రిమ రద్దీ ఒకటి రెండు రోజుల్లోనే సర్దుమణిగి పరిస్థితి సాధారణ స్థితికి చేరుకుంటుందని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.



# మల్టీస్టారర్ సినిమాలో కీర్తి సురేష్

నేషనల్ అవార్డు విన్నర్, 'మహానటి' కీర్తి సురేష్ ప్రస్తుతం తన కెరీర్‌లో గోల్డెన్ పీరియడ్‌ను ఎంజాయ్ చేస్తున్నారు. టాలీవుడ్‌లో వరుస హిట్లు కొడుతూనే, బాలీవుడ్‌లో కూడా 'రఫ్తార్' వంటి క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. తాజాగా ఈ అమ్మడు ఖాతాలో మరో భారీ తెలుగు సినిమా వచ్చి చేరినట్లు సోషల్ మీడియాలో వార్తలు హల్చల్ చేస్తున్నాయి. ఇటీవల 'శంకర్ వరప్రసాద్' చిత్రంతో బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేసిన దర్శకుడు అనిల్ రావిపూడి, ఇప్పుడు ఒక భారీ మల్టీస్టారర్ కథను సిద్ధం చేశారు. ఇక ఇందులో విక్టరీ వెంకటేష్ నందమూరి కళ్యాణ్ రామ్ వంటి ఇద్దరు స్టార్ హీరోలు కలిసి నటిస్తుండగా.. కీర్తి సురేష్ హీరోయిన్‌గా అవకాశం దక్కించుకున్నట్లు సమాచారం. అనిల్ రావిపూడి సినిమాల్లో హీరోయిన్ల పాత్రలు చాలా ఎనర్జిటిక్‌గా ఉంటాయి, కాబట్టి కీర్తి ఈ సినిమాలో కొత్త మేనరిజమ్స్‌తో అలరించడం ఖాయమని తెలుస్తోంది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థలు షైన్ స్క్రీన్స్ సురేష్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇక ఈ సినిమాను వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. పండగ సీజన్‌లో వెంకటేష్ ఫ్యామిలీ ఆడియన్స్‌ను, కళ్యాణ్ రామ్ మాస్ ప్రేక్షకులను ఆకట్టుకుంటే బాక్సాఫీస్ దగ్గర రికార్డులు తిరగరాయడం ఖాయం అని చెప్పొచ్చు. త్వరలోనే ఈ సినిమా షూటింగ్,కీర్తి సురేష్ పాత్రకు సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడి కానున్నాయట.



## డైరెక్టర్ నాతో అసభ్యంగా ప్రవర్తించాడు

కుంభమేళా కారణంగా ఓవర్ నైట్ స్టార్ అయిన మోనాలిసా మరోసారి వార్తలు నిలిచారు. దర్శకుడు సనోజ్ మిశ్రాపై సంచలన ఆరోపణలు చేశారు. సినిమా సెట్ లో తనతో అసభ్యంగా ప్రవర్తించారని, ఒంటరి దాన్ని చేసి ఆడుకున్నారని షాకింగ్ నిజాలను బయటపెట్టారు మోనాలిసా. ఈ ఘటన జరిగినప్పుడు తాను మైనర్ అని వ్యాఖ్యానించారు. కుటుంబ సభ్యులకు చెప్పినప్పటికీ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలోనే దర్శకుడు సనోజ్ మిశ్రాపై ఫిర్యాదు చేయనున్నట్లు ప్రకటన చేశారు. ఇటీవల ఫర్హాన్ ఖాన్ ను వివాహం చేసుకున్న మోనాలిసా, తన కుటుంబంపై కూడా ఆరోపణలు చేశారు. తన ఫ్యామిలీ నుంచి ప్రాణహాని ఉందని గతంలో పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు. ఇది ఇలా ఉండగా, తన చిరకాల మిత్రుడు ఫర్హాన్ ఖాన్ ను ఇటీవలే మోనాలిసా పెళ్లి చేసుకున్నారు. కేరళలోని తిరువనంతపురంలో వీళ్ళ వివాహం గ్రాండ్ గా జరిగింది. సరిగ్గా సంవత్సరం కిందట మహారాష్ట్రకు చెందిన నటుడు ఫర్హాన్ ఖాన్ , మోనాలిసాకు ఫేస్బుక్ ద్వారా పరిచయం ఏర్పడింది. ఆ తర్వాత ఈ ఇద్దరు ప్రేమించుకుని, లేటెస్ట్ గా పెళ్లి చేసుకున్నారు. అయితే వీరి వివాహాన్ని మోనాలిసా ఫ్యామిలీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.




## ఆ అవమానం భరించలేకపోయా

బాలీవుడ్ సినిమాల్లో తన గ్లామర్‌తో మెప్పించిన నటి సమీరా రెడ్డి. ప్రస్తుతం ఆమె సినిమాలకు దూరంగా ఉన్నప్పటికీ, సోషల్ మీడియా ద్వారా నిత్యం వార్తల్లో నిలుస్తూనే ఉంటారు.తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న సమీరా, తన చిన్ననాటి చేదు అనుభవాలను పంచుకున్నారు. "నా చిన్నతనంలో నాకు తీవ్రమైన నత్తి ఉండేది. నేను ఏదైనా మాట్లాడటానికి ప్రయత్నిస్తే అక్షరాలు సరిగ్గా వచ్చేవి కావు. దానివల్ల నాతో పాటు చదువుకునే పిల్లలు, చుట్టుపక్కల వారు నన్ను విపరీతంగా వెక్కిరించేవారు. నన్ను ఆటపట్టిస్తూ వేధించేవారు. ఆ వయసులో ఆ అవమానాలు భరించడం నాకు చాలా కష్టంగా ఉండేది. నా ఆత్మవిశ్వాసం పూర్తిగా దెబ్బతిన్న సమయం అది ఈ సమస్య నుండి బయటపడటానికి, నాపై నాకు నమ్మకం కలగడానికి నేను సంవత్సరాల తరబడి థెరపీ చేయించుకోవాల్సి వచ్చింది. ఎన్నో వ్యాయామాలు, కఠినమైన ప్రాక్టీస్ తర్వాతే నేను ఈ రోజు ఇలా ధైర్యంగా మాట్లాడగలుగుతున్నాను. కానీ, దురదృష్టవశాత్తూ ఇప్పటికీ నేను ఎప్పుడైనా మాట తడబడి నత్తిగా మాట్లాడితే.. ఎవరైనా దానిపై సెటైర్లు వేసినా లేదా నవ్వుకున్నా నాకు చాలా బాధగా ఉంటుంది. ఆ పాత చేదు జ్ఞాపకాలు మళ్ళీ గుర్తొస్తాయి" అని ఎమోషనల్ అయింది. కేవలం నత్తి సమస్యే కాకుండా, సినిమా ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో తన రంగు గురించి, బాడీ షేప్ గురించి కూడా ఎదురైన విమర్శలను ఆమె ధైర్యంగా ఎదుర్కొన్నారు. లోపాలు ఎవరికైనా ఉంటాయని, వాటిని అధిగమించి ముందుకు సాగడమే నిజమైన విజయమని సమీరా తన మాటల ద్వారా నిరూపించారు. ఒక స్టార్ హీరోయిన్ తన బలహీనతను ఇంత బహిరంగంగా ఒప్పుకోవడం పట్ల నెటిజన్లు ఆమెను అభినందిస్తున్నారు.

## 'అదుర్స్' సినిమా సీక్వెల్‌పై క్లారిటీ ఇచ్చిన వి.వి వినాయక్



టాలీవుడ్ హిస్టరీలో అత్యంత ప్రజాదరణ పొందిన సినిమాల్లో 'అదుర్స్' ఒకటి. యంగ్ టైగర్ ఎన్టీఆర్, మాస్ డైరెక్టర్ వి.వి. వినాయక్ కాంబినేషన్‌లో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సృష్టించిన ప్రభంజనం అంతా ఇంతా కాదు. ముఖ్యంగా ఇందులో ఎన్టీఆర్ చేసిన డబుల్ యాక్షన్.. ఒకవైపు మాస్ హీరోగా 'నరసింహ', మరోవైపు అమాయకపు బ్రాహ్మణుడిగా 'చారి' పాత్రలో చేసిన రచ్చ ఇప్పటికీ ప్రేక్షకులకు కళ్లముందే ఉంటుంది. అయితే, గత కొన్నేళ్లుగా ఈ సినిమాకు సీక్వెల్ వస్తుందని సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా ఈ విషయంపై దర్శకుడు వి.వి.వినాయక్ పూర్తి క్లారిటీ ఇచ్చి ఫ్యాన్స్‌ను నిరాశపరిచారు. ఇటీవల ఒక కార్యక్రమంలో పాల్గొన్న వి.వి. వినాయక్, 'అదుర్స్ 2' గురించి అడిగిన ప్రశ్నకు చాలా నిజాయితీగా సమాధానం ఇచ్చారు. "మనం నిజం మాట్లాడుకుంటే.. ఆ సినిమా కథ అక్కడితోనే అయిపోయింది. సీక్వెల్ తీయడానికి ఇప్పుడు అక్కడ ఏమీ మిగలలేదు. ఒకవేళ సీక్వెల్‌ను బలవంతంగా తీసినా, మళ్లీ అంత గొప్పగా చేయగలమనే నమ్మకం నాకు లేదు. మొదటి భాగం అందించిన ఆ అనుభూతిని దెబ్బతీయడం నాకు ఇష్టం లేదు. అందుకే ఈ విషయాన్ని ఇంతటితో వదిలేయడమే అందరికీ మంచిది" అని ఆయన స్పష్టం చేశారు. అదుర్స్ సినిమాలో ఎన్టీఆర్, బ్రహ్మానందం మధ్య పండిన కామెడీ ఒక అద్భుతమని, దాన్ని మళ్లీ రీక్రియేట్ చేయడం అంత సులభం కాదని ఆయన అభిప్రాయపడ్డారు.



## చరణ్‌కు గాయం.. 'పెద్ది' సంబరాలకు ఆటంకం?

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్‌కు ఇటీవల ప్రమాదవశాత్తూ గాయపడ్డారని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దాంతో చరణ్ నటిస్తున్న 'పెద్ది' సినిమా నుంచి రాబోయే అప్‌డేట్ ఆలస్యమవుతుందేమోనని అభిమానుల్లో సందేహాలు మొదలయ్యాయి. అయితే యూనిట్ తాజాగా ఇచ్చిన స్పష్టతతో ఆ అనుమానాలన్నీ తొలగిపోయాయి. చరణ్ ఎడమ కంటికి చిన్నపాటి గాయం మాత్రమే జరిగింది. దానికి వెంటనే ట్రీట్‌మెంట్ జరిగిందని 'పెద్ది' టీమ్ తెలిపింది. రేపట్నుంచే ఆయన తిరిగి సెట్స్‌లో పాల్గొనబోతున్నారని కూడా ప్రకటించింది. ఇక అభిమానులకు గుడ్ న్యూస్ ఏమిటంటే.. చరణ్ పుట్టినరోజు కానుకగా 'పెద్ది' నుంచి ప్రత్యేక గ్లింప్స్ రాబోతోంది. మార్చి 27 ఉదయం 11:07 గంటలకు దర్శకుడు బుచ్చిబాబు ఇప్పటికే రెడీ చేసిన టీజర్ విడుదల కానుంది. ఇప్పటికే చరణ్ చేసిన బ్యాట్ విన్యాసం సోషల్ మీడియాలో సూపర్ హిట్ అయింది. అదే తరహాలో ఈ బర్త్‌డే టీజర్ కూడా భారీ విజయాన్ని సాధిస్తుందనే అంచనాలు ఉన్నాయి. అంటే రామ్ చరణ్ గాయంపై ఎలాంటి ఆందోళన అవసరం లేదు. పెద్ది సినిమాకు సంబంధించిన అప్‌డేట్స్, సంబరాలు ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగనున్నాయి. ఈ విషయాన్ని తెలియజేస్తూ పెద్ది టీమ్ ఓ పోస్టర్‌ను కూడా విడుదల చేసింది.ఖ

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.